


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 138 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | బుధవారం - 08 - జులై - 2026 | వెల రూ. 5 /-

# కాళేశ్వరం పై చర్చకు సై



## ప్రతిపక్షానికి రేవంత్ రెడ్డి సవాల్..!

- పరిష్కారం చూపిస్తే ప్రతిపక్ష నాయకుడి ఆధ్వర్యంలోనే పునరుద్ధరణ పనులకు సిద్ధమన్న ముఖ్యమంత్రి.
- నిపుణుల అనుమతి లేకుండా హడావిడిగా బ్యారేజీల్లో నీళ్లు నింపితే మరిన్ని ప్రమాదాలు తప్పవని హెచ్చరిక.
- రూ. 38 వేల కోట్ల ప్రాణహిత చేవెళ్లను రీడిజైన్ పేరుతో రూ. 1.47 లక్షల కోట్లకు పెంచారని కాగ్ తప్పుబట్టిన వైనం.



**నేటి శుభోదయ, హైదరా బాద్ :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుత స్థితిగతులపై శాసనసభ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి సమగ్రంగా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అనుభవజ్ఞులైన ప్రతిపక్ష నాయకుడు సభకు హాజరై, నిపుణులు మరియు మేధావుల్లో నమ్మకం కలిగించగలిగితే వారి ఆధ్వర్యంలోనే పునరుద్ధరణ పనులు కొనసాగించ డానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని, ఈ విషయంలో తమకు ఎలాంటి బేషజాలు లేవని ఆయన నిర్మొహమాటంగా ప్రకటించారు. నిపుణులు క్షుణ్ణంగా పరిశీలించి భూమి లోపల ఉన్న సమస్యలకు సరైన పరిష్కారం చూపించకుండా హడావిడిగా బ్యారేజీల్లో నీళ్లు నింపితే మరింత పెద్ద ప్రమాదం జరుగుతుందని హెచ్చరించిన ఆయన, లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టును ఎలాగైనా నిలబె ట్టుకోవాలన్నదే ప్రభుత్వ తాపత్రయమని తేల్చిచెప్పారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి "కూలిన కాళేశ్వరం – వైఫల్యాల నుంచి పునర్నిర్మాణం వైపు" అనే అంశంపై ఎన్‌డీఎస్ఏ, రాష్ట్ర, కేంద్ర సంస్థల నివేదికల సారాంశంతో కూడిన ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో జలయజ్ఞంలో భాగంగా కేవలం రూ. 38 వేల కోట్లతో, చిన్నచిన్న లిఫ్టులు తప్ప చాలా వరకు గ్రావిటీ ద్వారా 16.60 లక్షల ఎకరాలకు నీరందించేలా ప్రతిపాదించిన ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు స్వరూపాన్ని, తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ....

▸▸2

# మోదీ నాయకత్వానికి గుర్తింపు

- ప్రధానికి ఇండోనేసియా అత్యున్నత పౌర పురస్కారం



▸▸2

# ఒక్క కారు పాడైందని నిరూపించండి

## - E20 పెట్రోల్‌పై గడ్కరీ సవాల్

- E20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం జరగలేదన్న గడ్కరీ
- విమర్శలను పెయిడ్ ప్రచారంగా అభివర్ణించిన కేంద్ర మంత్రి
- మైలేజీ తగ్గడంపై సోషల్ మీడియాలో వినియోగదారుల ఆందోళన



2

# నీటి వాటా కోసం ఎంతకైనా తెగిస్తాం

## - భారత్‌కు పాక్ సైన్యం వార్నింగ్!

- సింధు జలాల వాటా కోసం అన్ని చర్యలు తీసుకుంటామన్న పాక్ సైన్యం
- నీటి కోసం భారత్‌తో యుద్ధానికైనా సిద్ధమంటూ బిలావల్ భుట్టో వ్యాఖ్యలు
- పహల్గాం దాడి తర్వాత సింధు ఒప్పందాన్ని నిలి[illegible]భారత్
- ఉగ్రవాదాన్ని ఆపనంత వరకు ఒప్పందంపై ముందడుగు లేదని కేంద్రం స్పష్టీకరణ



2

# తెలంగాణలో రైతుల భూములపై భారీ కుట్ర జరుగుతోంది

## - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- రైతుల భూ హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న ప్రవీణ్ కుమార్
- కాళేశ్వరంలో నీళ్లు ఉన్నా పొలాలకు అందకుండా చేస్తున్నారని మండిపాటు
- భూభారతి పోర్టల్ ద్వారా అక్రమ భూమి బదిలీలు జరుపుతున్నారని ఆరోపణ



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో రైతులు, భూమి యజమానుల ఆస్తులపై భారీ కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా, భూమి హక్కుల పరంగా దెబ్బతీస్తోందని విమర్శించారు. ఒకవైపు, కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లున్నా కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేయకుండా రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్నారని... మరోవైపు, భూభారతి పోర్టల్ ద్వారా అక్రమ భూమి బదిలీలు జరుపుతున్నారని ఆరోపించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పోర్టల్‌లో దాదాపు 22 వేల భూ బదిలీలు అక్రమంగా జరిగాయని, రైతులకు తెలియకుండానే వారి భూములు ఇతరులకు మార్చేశారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. నిషేధిత జాబితా భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను కూడా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి తమ ఇష్టానికి బదలాయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ బాగా పని చేస్తుండగా, కాంగ్రెస్ వచ్చాక భూమాఫియా రాజ్యం మొదలైందని విమర్శించారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూకబ్జాలు పెరిగాయని, రైతుల ఆస్తులను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# కేటీఆర్ కుమారుడు హిమాన్షుకు స్వల్ప గాయం..

## - ఆసుపత్రికి కేసీఆర్



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమా రుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనవడు హిమాన్షు రావు ప్రమాదవశాత్తు గాయపడ్డా డు. నిన్న సాయంత్రం జిమ్‌లో వ్యాయామం చేస్తుండగా అతడి ముక్కుకు స్వల్ప గాయ మైంది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం హైద రాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రికి తర లించారు. ప్రస్తుతం వైద్యులు హిమాన్షుకు అవసరమైన చికిత్స అందిస్తు న్నారు. కుమారుడికి గాయమైందన్న సమాచారం అందుకున్న కేటీఆర్, బీఆర్ఎస్ సీనియర్ నేత టి. హరీశ్ రావుతో కలిసి వెంటనే ఆసుపత్రికి చేరుకున్నారు. హిమాన్షు ఆరోగ్య పరిస్థితిపై వారు వైద్యులను అడిగి ఆరా తీశారు. మనవడు గాయపడిన విషయం తెలిసిన వెంటనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా పరామర్శిం చేందుకు ఆసుపత్రికి బయలుదేరారు.

# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

## - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన

- సింగరేణికి నైనీ కోల్ బ్లాక్
- తాడిచెర్ల-2 బ్లాక్ కూడా కేటాయింపు
- బొగ్గు ఉత్పత్తి పెంచాలని సూచన
- నైనీలో 35 ఏళ్లకు సరిపడా నిల్వలు
- రూ.75 వేల కోట్ల ఆదాయం అంచనా




▸▸2

# కడియం శ్రీహరిపై రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ఫిర్యాదు

- కాంగ్రెస్ పార్టీలో కొండా సురేఖ వర్సెస్ కడియం శ్రీహరి
- తన శాఖ అధికారులతో తనకు సమాచారం ఇవ్వకుండా కడియం సమీక్ష నిర్వహించారన్న సురేఖ
- మంత్రిగా తన పరిధిని బేఖాతరు చేశారని మండిపాటు
- కడియంపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్



▸▸2

# మోదీ నాయకత్వానికి గుర్తింపు..

## - ప్రధానికి ఇండోనేసియా అత్యున్నత పౌర పురస్కారం

**మొదటిపేజీ తరువాయి..**
భారత్, ఇండోనేషియా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చాయి. రక్షణ, వాణిజ్యం, సాంకేతికత, ఆరోగ్యం, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని విస్తృతం చేసే లక్ష్యంతో ఇరు దేశాలు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఈ చారిత్రక పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీకి ఇండోనేషియా తమ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'బింటాంగ్ ఆదిపుర్ణ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ఇండోనేషియా'ను ప్రదానం చేసి అరుదైన గౌరవాన్ని అందించింది. జకార్తా పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ఒప్పందాలు కుదిరాయి. రక్షణ రంగంలో సహకారం ఈ ఒప్పందాల్లో ప్రధానంగా నిలిచింది. సముద్ర భద్రత, భద్రతా సహకారంపై ఉన్న అవగాహన ఒప్పందాన్ని ఇరు దేశాలు పొడిగించాయి. దీనికితోడు, ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థను అందించేందుకు ఒక రక్షణ కాంట్రాక్టుపై సంతకాలు జరిగాయి. అదేవిధంగా, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్), ఇండోనేషియాకు చెందిన రిపబ్లికోర్ప్ మధ్య గగనతలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణుల సహకారంపైనా ఒక ఒప్పందం కుదిరింది. వాణిజ్య, ఆర్థిక రంగాల్లోనూ వ్యూహాత్మక భాగస్వామ్యానికి బలమైన పునాది పడింది. ఖనిజాలు, ఉక్కు సరఫరా వ్యవస్థలలో సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఇండోనేషియాకు చెందిన పీటీ క్రాకటౌ స్టీల్ మధ్య ఒక వ్యూహాత్మక జాయింట్ వెంచర్ ఏర్పాటు కానుంది. వీటితో పాటు విపత్తు నిర్వహణ, వ్యవసాయం, టెలికమ్యూనికేషన్స్, వైద్య ఉత్పత్తుల నియంత్రణ, ఎన్నికల నిర్వహణ వంటి అంశాలపై కూడా పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి.

# ఒక్క కారు పాడైందని నిరూపించండి

## - E20 పెట్రోల్‌పై గడ్కరీ సవాల్

**మొదటిపేజీ తరువాయి..** దేశంలో 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ (E20) వినియోగం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయనే ఆరోపణలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా ఖండించారు. E20 పెట్రోల్ కారణంగా కనీసం ఒక్క కారు పాడైందని నిరూపించాలని ఆయన విమర్శకులకు సవాల్ విసిరారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారాన్ని ఆయన "పెయిడ్ క్యాంపెయిన్"గా అభివర్ణించారు. ఇంధన దిగుమతుల కోసం దేశం ఏటా రూ. 22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని, ఇథనాల్ ఉత్పత్తి ద్వారా రైతులకు రూ. 45,000 కోట్ల అదనపు ఆదాయం లభిస్తోందని ఆయన వివరించారు. ఇంధన దిగుమతులను తగ్గించుకుంటూ, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వాడకాన్ని వేగవంతం చేస్తోంది. నిర్దేశించుకున్న గడువు కంటే ముందే, 2026 ఏప్రిల్ నాటికి E20 లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం చెరకు పిప్పి, నూకలు, మొక్కజొన్నల నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అయితే, ఈ మిశ్రమ పెట్రోల్ వాడకం వల్ల మైలేజీ తగ్గుతోందని, పాత వాహనాల ఇంజిన్లపై ఇది దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని సోషల్ మీడియా వేదికగా కొందరు వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం, వాహన తయారీ సంస్థలు ముక్తకంఠంతో తోసిపుచ్చుతున్నాయి. ఇథనాల్ కలపడం వల్ల మైలేజీలో 2 నుంచి 5 శాతం వరకు స్వల్ప తగ్గుదల ఉండవచ్చని, అంతకు మించి ఇంజిన్‌కు ఎలాంటి ప్రమాదం ఉండదని పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి గతంలోనే స్పష్టం చేశారు. మారుతి సుజుకి, టయోటా, హీరో మోటోకార్ప్ వంటి ప్రముఖ సంస్థలు సైతం E20 వినియోగానికి మద్దతు తెలిపాయి. లక్షలాది పాత వాహనాలకు సర్వీసింగ్ నిర్వహించినా, ఇథనాల్ వల్ల తలెత్తిన సమస్యలు ఏవీ గుర్తించలేదని మారుతి సుజుకి వెల్లడించింది. కల్తీ ఇంధనం వల్ల పాడైన కారును చూపిస్తూ, అది E20 ప్రభావమేనని ప్రచారం చేస్తున్న ఒక వైరల్ వీడియోను టయోటా సంస్థ ఇప్పటికే ఖండించింది.

# నీటి వాటా కోసం ఎంతకైనా తెగిస్తాం

## - భారత్‌కు పాక్ సైన్యం వార్నింగ్!

**మొదటిపేజీ తరువాయి..**
భారత్, పాకిస్థాన్ మధ్య చారిత్రక సింధు జలాల ఒప్పందంపై వివాదం మరింత తీవ్ర రూపం దాల్చుతోంది. ఇప్పటివరకు కేవలం రాజకీయ నాయకులకే పరిమితమైన హెచ్చరికలు, ఇప్పుడు పాక్ సైనిక నాయకత్వం నుంచి కూడా వ్యక్తమవుతున్నాయి. సింధు జలాల్లో తమకు న్యాయబద్ధంగా రావాల్సిన నీటి వాటాను దక్కించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పాకిస్థాన్ సైన్యం తీవ్రంగా హెచ్చరించింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న సంబంధాలను మరింత జఠిలం చేస్తోంది. పాక్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ అధ్యక్షతన జరిగిన 276వ కోర్ కమాండర్ల ఉన్నత స్థాయి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ ప్రభుత్వ ఆదేశాలకు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సింధు జలాల్లో తమ హక్కును కాపాడుకోవడానికి కట్టుబడి ఉన్నామని సైన్యం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం లేదా మళ్లించడాన్ని 'యుద్ధ చర్య'గా పరిగణిస్తామని గత ఏడాది ఏప్రిల్ 24న పాక్ జాతీయ భద్రతా కమిటీ (ఎన్ఎస్‌సీ) చేసిన తీర్మానాన్ని ఈ సమావేశంలో పునరుద్ఘాటించారు. దేశ సన్నద్ధత, వృత్తి నైపుణ్యం పట్ల సమావేశం సంతృప్తి వ్యక్తం చేసింది. మరోవైపు, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) చైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ కూడా భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సింధు నది జలాలను భారత్ ఒక 'ఆయుధం'గా మార్చుకోవాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నీటి హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అవసరమైతే భారత్‌తో యుద్ధం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. సైనిక సమావేశంలో ఆఫ్ఘన్ గడ్డపై నుంచి పాక్‌లో జరుగుతున్న ఉగ్రదాడులపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. కశ్మీరీలకు తమ నైతిక, రాజకీయ మద్దతు కొనసాగుతుందని పునరుద్ఘాటించారు. గత ఏడాది పహల్గాంలో 26 మంది మృతికి కారణమైన భీకర ఉగ్రదాడి తర్వాత, దానికి ప్రతీకార చర్యగా 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. సరిహద్దు ఉగ్రవాదానికి పాకిస్థాన్ శాశ్వతంగా, విశ్వసనీయంగా స్వస్తి పలికేంత వరకు ఈ ఒప్పందంపై ముందుకు వెళ్లేది లేదని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. క్షేత్రస్థాయి వాస్తవాలకు విరుద్ధంగా ఒప్పందాలు ఒంటరిగా మనుగడ సాగించలేవని భారత్ స్పష్టం చేసింది.

# కాళేశ్వరంపై చర్చకు సై

## - ప్రతిపక్షానికి రేవంత్ రెడ్డి సవాల్!

**మొదటిపేజీ తరువాయి..** రీడిజైన్ పేరుతో మార్చేసిందని విమర్శించారు. రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ వద్దన్నా వినకుండా వ్యాప్కోస్ సంస్థకు అప్పగించి, ఆయకట్టు పెంచకుండానే వ్యయాన్ని రూ. 1.47 లక్షల కోట్లకు పెంచడాన్ని కాగ్ తప్పుబట్టిందని గుర్తుచేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాంతాలు లూస్ సాయిల్ (ఇసుక నేలలు) కావడం వల్ల నిర్మాణానికి అనుకూలం కాదని ఆనాడే సర్ ఆర్థర్ కాటన్ చెప్పినప్పటికీ, పునాదిలోని భూ పటిష్టతను లెక్కచేయకుండా ఇసుక మీద బ్యారేజీలు కట్టడం వల్లే గేట్ల అలైన్‌మెంట్లు తప్పాయని, ప్రాజెక్టుకు వెన్నుపూస లాంటి మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలిందని ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యత, నిర్మాణ, నిర్వహణ లోపాల వల్లే ఇది జరిగిందని ఎన్‌డీఎస్ఏ స్పష్టంగా తేల్చిందని, గత ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు శిక్ష అనుభవించకూడదనే ఉద్దేశంతోనే, గతంలో కట్టిన సెక్రటేరియట్, ప్రజాభవన్ తరహాలోనే కాళేశ్వరాన్ని కూడా వాడుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన రూ. 97 వేల కోట్ల అప్పుకు గాను తాము ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే రూ. 33 వేల కోట్లు అప్పులు చెల్లిస్తూనే, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, ఉచిత విద్యుత్, రూ. 500 లకే సిలిండర్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, తొలి ఏడాదిలోనే 67,618 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని వివరించారు. అలాగే, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి రోజున రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున జీవిత బీమా సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు.

# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

## - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన

**మొదటిపేజీ తరువాయి..** సింగరేణికి మరో రెండు కీలక బొగ్గు బ్లాక్‌లు దక్కనున్నాయి. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌తో పాటు తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికి కేటాయిస్తున్నట్లు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయం సంస్థ భవిష్యత్తుకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు. ఢిల్లీలో మంగళవారం మాట్లాడిన కిషన్ రెడ్డి సింగరేణికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కేలా కేంద్రం చొరవ తీసుకుందని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు బ్లాక్‌ల వేలంలోనూ సింగరేణి పాల్గొనేలా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో మరో 35 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని కిషన్‌రెడ్డి చెప్పారు. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. తెలంగాణలో లక్షలాది కుటుంబాల జీవనాధారం సింగరేణి అని పేర్కొన్నారు. తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఈ బ్లాక్‌తో సంస్థ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. భవిష్యత్తులో ఉత్పత్తి పెరగడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు.

# కడియం శ్రీహరిపై రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ఫిర్యాదు

**మొదటిపేజీ తరువాయి..** మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య ఆధిపత్య పోరు కాంగ్రెస్ పార్టీలో దుమారం రేపుతోంది. కడియం శ్రీహరిపై ఏకంగా సీఎం రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి అయిన తనకే కనీస సమాచారం ఇవ్వకుండా... ఆ శాఖ ఉన్నతాధికారులతో కడియం ఏకంగా అధికారిక సమీక్ష నిర్వహించారంటూ మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఆమె నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మూడు పేజీల లేఖ రాస్తూ అధికారికంగా ఫిర్యాదు చేశారు. కడియం శ్రీహరి ప్రభుత్వ పరిపాలనా విధానాలను, మంత్రిగా తన అధికార పరిధిని పూర్తిగా బేఖాతరు చేశారని ఆమె సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దేవాదాయ శాఖకు సంబంధించిన పరిపాలన, కీలక నిర్ణయాలు, అధికారిక సమీక్షలన్నీ పూర్తిగా సంబంధిత శాఖా మంత్రి పరిధిలోకే వస్తాయని కొండా సురేఖ స్పష్టం చేశారు. కానీ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదాయ శాఖ డైరెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులను పిలిపించుకుని... దేవాలయాల అభివృద్ధి, నిధుల కేటాయింపులు, మాస్టర్ ప్లాన్ల రూపకల్పన, భూముల పరిరక్షణ వంటి అంశాలపై సమీక్ష చేశారని లేఖలో మండిపడ్డారు. అంతేకాకుండా అధికారులకు డెడ్‌లైన్లు కూడా పెట్టడం పరిపాలనా పరంగా తీవ్ర అభ్యంతరకరమని, ఇది ప్రభుత్వ 'రూల్స్ ఆఫ్ బిజినెస్' స్ఫూర్తిని నిలువునా ఉల్లంఘించడమేనని తేల్చి చెప్పారు. రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉన్న కడియం శ్రీహరికి... శాఖా పరమైన నిర్ణయాలు మంత్రి ఆధ్వర్యంలోనే జరగాలనే కనీస విషయం తెలియదా అని కొండా సురేఖ నిలదీశారు. తనను పూర్తిగా పక్కనపెట్టి ఇలాంటి సమీక్షలు చేయడం ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో చెడు సంప్రదాయానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి అధికార యంత్రాంగంలో తీవ్ర అయోమయానికి కారణమవుతాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కడియం శ్రీహరి నుంచి వివరణ కోరాలని... అలాగే పార్టీ క్రమశిక్షణా కమిటీ ద్వారా విచారణ జరిపించి ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కొండా సురేఖ కోరారు.

# ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు..

## - భారత్‌తో 200 మిలియన్ డాలర్ల డీల్

**నేటి శుభోదయ, డెస్క్ :**
రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. ఇండోనేషియాకు సుమారు 200 మిలియన్ డాలర్ల (రూ.1,900 కోట్లు) విలువైన రెండు బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్యాటరీలను సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం ఇరు దేశాల మధ్య జరిగిన పలు కీలక రక్షణ ఒప్పందాల్లో భాగంగా ఈ డీల్ ఖరారైంది. ఈ ఒప్పందంతో బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేసిన మూడో విదేశీ కస్టమర్‌గా ఇండోనేషియా నిలిచింది. ఇప్పటికే 2022లో ఫిలిప్పీన్స్ మూడు బ్యాటరీల కోసం ఒప్పందం చేసుకోగా, ఈ ఏడాదే వియత్నాం కూడా బ్రహ్మోస్ కొనుగోలుకు అంగీకరించింది. తాజా ఒప్పందంతో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ తన రక్షణ భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటోంది. ఈ డీల్ కేవలం బ్రహ్మోస్ క్షిపణులకే పరిమితం కాలేదు. ఆస్త్రా ఎయిర్-టు-ఎయిర్ క్షిపణి వ్యవస్థలు, కీలకమైన రక్షణ సాంకేతిక




పరిజ్ఞానం బదిలీ, సముద్ర భద్రత వంటి అంశాలపై కూడా ఇరు దేశాలు అంగీకారానికి వచ్చాయి. గత ఏడాది నవంబర్‌లో జరిగిన ఇరు దేశాల రక్షణ మంత్రుల సమావేశంలోనే ఈ ఒప్పందాలపై చర్చలు మొదలయ్యాయి. భారత్‌కు చెందిన డీఆర్‌డీవో, రష్యాకు చెందిన ఎన్పీవో మషినోస్ట్రోయెనియా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణిని అభివృద్ధి చేశాయి. ఇది భారత త్రివిధ దళాల్లోనూ సేవలందిస్తోంది. భారత్ మరో అరడజను దేశాలతో బ్రహ్మోస్ అమ్మకాలపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. సాధారణంగా ఒక బ్రహ్మోస్ బ్యాటరీలో 4 లాంచర్లు ఉంటాయి. ఒక్కో లాంచర్ పై 3 రెడీ టు ఫైర్ బ్రహ్మోస్ క్షిపణులు ఉంటాయి. ఆ లెక్కన ఒక బ్యాటరీలో మొత్తం 12 క్షిపణులు ఉంటాయి. వీటిని కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే వేర్వేరు లక్ష్యాలపై ప్రయోగించవచ్చు.

## ధర్పల్లి గ్రామంలో వీడీసీ ఆధ్వర్యంలో మాటు కాలువ శుభ్రం



**నిజామాబాద్, నేటి శుభోదయ :** ధర్పల్లి మండల కేంద్రంలో విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలోని చెరువులోకి వచ్చే మాటు కాలువను శుభ్రం చేశారు. ఎన్నో రోజులుగా చెత్తాచెదారంతో కూడుకుని ఉన్న మాట కాలువను గ్రామా అభివృద్ధి కమిటీ సభ్యులు దానిని గుర్తించి కాలువలోని చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను, కాల్వలో పేరుకుపోయిన చెత్తను జెసిపి సహాయంతో శుభ్రం చేయించారు.వర్షాకాలంలో వచ్చే నీరు కాలువ నుండి అధికంగా వస్తుందని చెత్త చెదారం వల్ల నీళ్లు వృధా గ పక్క కు వెళుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలోఅభివృద్ధి కమిటీ చైర్మన్ ఆర్మూర్ రంజిత్, వీడీసీ సభ్యులు చిలుక సాయికృష్ణ, బంగారు గంగ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


## వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ కట్టుబడి ఉంది

**- ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్**



**ఖమ్మం, నేటి శుభోదయ :** వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఇన్‌చార్జి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ తెలిపారు. ఖమ్మం నగరంలోని పిస్తా హౌస్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన అనంతరం తన కుమార్తె అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఒక వినియోగదారుడు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంబంధిత రెస్టారెంట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలు, వంటశాల నిర్వహణ, ఆహార భద్రత ప్రమాణాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా రెండు ఆహార పదార్థాల చట్టబద్ధ (యాక్ట్) నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ మాట్లాడుతూ, ప్రయోగశాల నివేదికలు అందిన అనంతరం వాటిలో తేలిన ఫలితాల ఆధారంగా ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఇతర ఆహార వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించడంతో పాటు, నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని, ఆహార భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.వినియోగదారులు ఆహారం తీసుకునే సమయంలో పరిశుభ్రత, నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నాసిరకం, కలుషితమైన లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఎటువంటి రాజీ లేకుండా ఫుడ్ సేఫ్టీ శాఖ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ పరిధిలో 6 వ వార్డు లో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ



**వైరా, నేటి శుభోదయ :** వైరా మున్సిపాలిటీ పరిధిలో ని 6 వ వార్డులో ప్రత్యేక ఓటర్ల సమగ్ర పునఃశ్చరణ సర్ కార్యక్రమం ఇంటింటికి వెళ్లి ఓటరుకు వివరాలను ఆన్లైన్ చేస్తున్నారు.వార్డు లోజరుగుతున్న ఈ కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని అప్లికేషన్లు ఆన్లైన్ చేశారని బిఎల్ఓ ను అడిగి తెలుసుకున్నారు. త్వరతగతిన్ పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఈ ప్రత్యేక ఓటర్ల సమగ్ర పునశ్చరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని కోరారు. ఓటును రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనే ఉందని, ఓటరు జాబితాలో ఏవైనా లోపాలు, సందేహాలు లేదాసవరణలుఅవసరమైతే సంబంధిత బియల్బిల్ఏలను సంప్రదించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఓటు ద్వారానే ప్రజాస్వామ్యంలో ప్రజల స్వరం ప్రతిధ్వనిస్తుందని పేర్కొన్నారు. ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీనాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వుంద్రు శ్యామ్ బాబు, 20వవార్డు కౌన్సిలర్ ఉంద్రువరలక్ష్మి , శ్యాంబాబు, తోటకూర శ్రీకాంత్, ఉయ్యూరి రామకృష్ణ, బి ఎల్ వో లక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్, నేటి శుభోదయ :** ధర్పల్లి మండల కేంద్రం లో పూసిన భాస్కర్, మాదిగ రాజనర్సయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్ ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి ఎమ్ ఆర్ పి ఎస్ ధర్పల్లి మండల ఇంచార్జ్ నక్క రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గత 31 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం, మాదిగ ఉపకులాల సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం రాజీలేని పోరాటం చేస్తోందని కొనియాడారు.పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ప్రారంభమైన ఈ ఉద్యమం, ఏ బి సి వర్గీకరణ సాధించుకున్నాం అంతేకాకుండా కులమత బేధం లేకుండా అన్ని వర్గాల కోసం శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు చేసిన ఉద్యమాలు దేశ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన మరియు శాంతియుతమైన సామాజిక ఉద్యమాలలో ఒకటిగా నిలిచిందని గుర్తుచేశారు. అదేవిధంగా మనం సాధించుకున్న ఏబీసీ వర్గీకరణ దీనిని వినియోగించుకోవాలని మన పిల్లలు చదువుపై దృష్టి సారించాలని మంచి మంచి ఉద్యోగాలు సాధించాలని తెలిపారుఈ జెండా ఆవిష్కరణ మరియు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మార్పీఎస్ స్థానిక నాయకులు,రాజా నర్సయ్య, పూసిన భాస్కర్,డ్రైవర్ నర్సయ్య తెడ్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు

## తాళ్ల రామడుగులో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పాల్గొన్న

**-జిల్లా నాయకులు నక్క రాజేందర్ మాదిగ**



**నిజామాబాద్ , నేటి శుభోదయ :** సిరికొండ మండల పరిధిలోని తాళ్ల రామడుగు గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాదిగ దండోర జెండా ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమం తెడ్డు చిన్న గంగాధర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నక్క రాజేందర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూమాదిగ ఉపకులాల హక్కుల సాధన కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక శక్తి ఎమ్మార్పీఎస్ అని కొనియాడారు. మూడు దశాబ్దాలుగా ఎందరో నాయకులు, కార్యకర్తల త్యాగాల పునాదులపై నిర్మితమైన ఈ సంఘం, ఎస్సీ వర్గీకరణ సాధించిందని అన్నారు సాధించిన ఏబీసీ వర్గీకరణను అందరూ వినియోగించు కోవాలని కోరారు ఎమ్ ఆర్ పి ఎస్ సిరికొండ మండల అధ్యక్షుడు మొట్టల దీపక్ మాదిగ, మాట్లాడుతూమహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో నడుస్తున్న ఈ ఉద్యమాన్ని అన్ని గ్రామంలో మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో ఎమ్ ఆర్ పి ఎస్ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెడ్డు చిన్న గంగాధర్ మాదిగ తాటిపల్లి గంగాధర్ మాదిగ దర్శనం రాజలింగం మాదిగ పత్రి గంగాధర్ మాదిగ నక్క బాబు మాదిగ తాటిపల్లి నాగేంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో వార్ రూం ను ప్రారంభించిన -నూతి సత్యనారాయణ గౌడ్




**ఖమ్మం, నేటి శుభోదయ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వార్ రూమ్ ను మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు. టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ వార్ రూమ్ ను ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ(సర్) ప్రక్రియ జరుతున్న తరుణంలో క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయాలని బూత్ లెవెల్ ఏజెంట్లతో నిత్యం అందుబాటులో ఉంటూ దిశా నిర్దేశం చేయుటకు, అర్హులైన ప్రతి ఓటర్ ను జాబితాలో చేర్పించుటకు కృషి చేయుటకు, బూత్ లెవెల్ ఏజెంట్లకు నిత్యం ఫోన్లు చేస్తూ తగిన సలహా సూచనలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరి లక్ష్మి నరసింహారావు, కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్,దామా స్వరూప, నాయకులు వేల్పుల మురళి, భవాని, ప్రతిభారెడ్డి,నీలవేణి, పద్మ,పంది రాజు గౌడ్, కుక్కల రామకృష్ణ, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముచ్చింతల్‌లో 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ'ని దర్శించుకున్న తెలంగాణ గవర్నర్ సతీమణి



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సతీమణి జానకి శుక్లా ఈరోజు ఉదయం హైదరాబాద్ శివార్లలోని ముచ్చింతల్‌లో కొలువై ఉన్న 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ'నీ స ంద ర్శించారు. ఈ సందర్భంగా ఆమె శ్రీ రామానుజాచార్యుల విగ్రహాన్ని భక్తిశ్ర ద ధ ల తో ద ర్శించుకున్నారు. ఆ ల య ప్రాంగణంలోని 108 దివ్య దేశాలను,ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆమె ప్రత్యేకంగా పరిశీలించారు.ఆలయ నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికి,రామానుజాచార్యుల విశిష్టతను,ఈ క్షేత్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ ఆధ్యాత్మిక పర్యటనలో ఆమె శ్రీ రామానుజాచార్యుల బోధనల పట్ల ఆసక్తిని కనబరిచారు.

# రేకులపల్లిలో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ధర్పల్లి తహసీల్దార్



**నిజామాబాద్, నేటి శుభోదయ :**
ధర్పల్లి మండలం రేకులపల్లిలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని తహశీల్దార్ టి.శాంత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటరు వివరాలు సవరణ ఇన్యుమరేషన్ ఫారాల స్వీకరణ ప్రక్రియ పరిశీలించి విధుల్లో ఉన్న అధికారులు బీఆర్వోలకు అవసరమైన సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి వివరాలు స్వీకరించి ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు.ధర్పల్లి మండల కేంద్రం లోని 12వ వార్డులో పిండి మమతా రాజ్ కుమార్, పవర్ యూత్ ఆధ్వర్యంలో (SIR) కార్యక్రమాన్ని నిర్వహించారు ధర్పల్లి మండలం లోని 12వ వార్డులో పవర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, వివరాల సవరణ, ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులు, బీఎల్ఓలకు అవసరమైన సూచనలు చేశారు. ఫారల్లో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు

# డిప్యూటీ కలెక్టర్ శ్రీజను మర్యాద పూర్వకంగా కలిసిన వైరా మున్సిపల్ ప్రజాప్రతినిధులు



**వైరా, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లా డిప్యూటీ కలెక్టర్ శ్రీజ వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా హెల్త్ వింగ్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, కౌన్సిలర్ వరలక్ష్మి , శ్యాంబాబు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు.ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, వైరా పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యలు, మున్సిపల్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. పట్టణాభివృద్ధికి జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన సహకారం అందించాలని ప్రజాప్రతినిధులు కోరగా, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ కలెక్టర్ శ్రీజ సూచించినట్లు తెలిపారు.

# 10న జాబ్ మేళా నిర్వహణ

## - జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం మెగా సిటీ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ ఖమ్మంలో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 10న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ (5) ఉద్యోగాలకు డిగ్రీ లేదా ఎంబిఏ అర్హత గలవారు, ప్లంబింగ్ టెక్నీషియన్స్ (20) ఉద్యోగాలకు ఏదేని ఐటిఐ లేదా ఇంటర్మీడియట్ అర్హత గలవారు, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు గల వారు అర్హులని ఎంపికైన వారికి వేతనం 14 వేల నుండి 16 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 25 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మంలో ఉన్నాయని, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్ ఆర్ సెల్ నెంబర్ 9281408255, 9550615853 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డంపింగ్ యార్డ్ హటావో సిద్ధాపూర్ బచావో

**షాద్నగర్, నేటి శుభోదయ :**
జంగారెడ్డి జిల్లాషాద్‌నగర్ నియోజకవర్గ కొత్తూరు మండలం పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ "డంపింగ్ యార్డ్ హటావో – సిద్ధాపూర్ బచావో" నినాదాలతో షాద్‌నగర్ చౌరస్తాలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రజల తరఫున తన మద్దతు ప్రకటించారు.అనంతరం షాద్‌నగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని వినతిపత్రాన్ని సమర్పించారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయ భూముల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, ఎమ్మె సత్య నారాయణ, కడెం శ్రీనివాస్ గౌడ్, ex ZPTC రామకృష్ణ,తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్





# సమస్యల వలయంలో ఏన్కూర్

- ప్రయాణికులకు బస్టాండ్ లేదు.
- విద్యార్థులకు డిగ్రీ కాలేజీ లేదు.
- రాత్రి వేళల్లో సెంట్రల్ లైటింగ్ లేదు.
- రోడ్డు వెడల్పు లేదు.





**ఖమ్మం, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల కేంద్రం నిత్యం రద్దీతో కళకళలాడుతున్నా, మౌలిక సదుపాయాల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేలాది వాహనాలు, వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులతో సందడిగా ఉండే ఈ మండల కేంద్రానికి సమస్యలు వెంటాడుతున్నాయి. దశాబ్ద కాలంగా బస్టాండ్, సెంట్రల్ లైటింగ్, డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతున్నా, ఇప్పటికీ కల గానే మిగిలిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు ఎండనక వాననక రోడ్డు వెంబడి నిలబడి బస్సుల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. నిత్యం నాయకులు, అధికారులు ఈ మార్గం గుండానే భద్రాచలం, ఖమ్మం వైపు రాకపోకలు సాగిస్తున్నా, సమస్యలపై దృష్టి సారించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డు వెడల్పు లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందిపడుతుండగా, సాయంత్రం వేళల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నా అధికారులు నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు డిగ్రీ కాలేజీ లేకపోవడంతో విద్యార్థులు ఖమ్మం లేదా కొత్తగూడేనికి వెళ్లాల్సి వస్తుండగా, లేకుంటే చదువు మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. ప్రభుత్వాలు, ఎమ్మెల్యేలు మారినా తమ మండలం సమస్యలు మాత్రం తీరడం లేదని, ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు గుర్తుకొస్తాయని స్థానికులు మండిపడుతున్నారు.ఏన్కూరు మండలాన్ని అభివృద్ధి చేసి చూపెడతామని ఎన్నికల ముందు నాయకులు ఇచ్చే హామీలు, ఎన్నికలు ముగిసిన వెంటనే గాలికి కొట్టుకుపోతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ఓట్ల కోసం వచ్చినప్పుడు చూపే శ్రద్ధ, సమస్యల పరిష్కారంలో మాత్రం కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం ఎంతోకాలంగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో స్థానికుల్లో అసంతృప్తి నానాటికీ పెరుగుతోంది. సమస్యలను సాధారణ అంశాలుగా కాకుండా, ప్రాధాన్యతతో పరిష్కరించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి బస్టాండ్, డిగ్రీ కాలేజీ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. రోడ్డు వెడల్పు పనులను వేగవంతం చేసి, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ డిమాండ్లపై ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించకపోతే, రానున్న రోజుల్లో ఆందోళన బాట పట్టక తప్పదని స్థానికులు హెచ్చరిస్తున్నారు.




# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం!

**వరంగల్, నేటి శుభోదయ :**
వరంగల్ నగర వ్యాప్తంగా మంగళవారం ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఐత చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వరంగల్ మండలు అధ్యక్షులు కన్నబోయిన ప్రమోద్ కుమార్ విచ్చేశారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ డివిజన్ సలహాదారులు తూడి రవీందర్ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు, అనంతరం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ మరియు చాక్లెట్లు పంచిపెట్టారు.ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ ఆశయాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కన్నబోయిన ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ..మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్ )అనేది ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామం లో జులై 7 1994 న మంద కృష్ణ మాదిగ చే స్థాపింపబడిన సామాజిక రాజకీయ ఉద్యమం.ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ అనేక రకమైన పోరాటాలతో పాటు చిన్నపిల్లల గుండె వ్యాధిగ్రస్తుల కొరకు వికలాంగుల వృద్ధాప్య పెన్షన్ల కొరకు ఆరోగ్యశ్రీ కొరకు సామాజిక న్యాయం సమానత్వం కొరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎన్నో మహా పోరాటాలు చేసిన పోరాట యోధుడు అని ప్రమోద్ పేర్కొన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగరేనని ఆయన చేసిన సామాజిక సేవలు గుర్తించి ఆయనకు కేంద్ర ప్రభుత్వం "పద్మశ్రీ" పురస్కారాన్ని ఇచ్చి సత్కరించిందని ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ నడుచుకోవాలని తెలియజేశారు.ఇటీవల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా కన్నబోయిన ప్రమోద్ కుమార్ ఎన్నికైన సందర్భంగా ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు ఆయనను ఘనంగా శాలువతో సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ డివిజన్ అధికార ప్రతినిధి ల్యాదల్ల రాజ్ కుమార్, ఎమ్మార్పీఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రాజు, ఎమ్మార్పీఎస్ డివిజన్ ఉపాధ్యక్షులు ఈదునూరి అజయ్, సహాయ కార్యదర్శి అంతడుపుల రాజు, మరియు ఎమ్మార్పీఎస్ డివిజన్ కార్యవర్గ సభ్యులు దౌడు సంపత్, డివిజన్ సీనియర్ నాయకులు యువజన నాయకులు, మహిళలు నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు



బుధవారం | హైదరాబాద్
08 - 07 - 2026
www.netisubhodaya.com
నేటి శుభోదయ




## ఓట్లు తొలగింపుకు బిజెపి కాంగ్రెస్ కుట్ర : ఆర్ జె సి కృష్ణ



**వైరా, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓట్లను తొలగించేందుకు బిజెపి కాంగ్రెస్ కుట్ర పందుతుందని వైరా నియోజకవర్గ సర్ ఇన్చార్జ్ మాజీ బిఆర్ఎస్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన వైరాలోని ఆయన బిఎల్ఎ ల పనితీరుపై ఆకస్మికంగా పర్యవేక్షించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బిఎల్ఎలు బిఎల్ఓ ల పనితీరును సమీక్షించారు. బిఎల్ఓ లతో మాట్లాడుతూ ప్రతి ఓటరు కు కావలసిన సరైన పత్రాలు ఉన్నాయా లేదా అనే విషయంపై ఆరా తీశారు. బిఎల్ఓ లకు సరైన శిక్షణ లేకపోవడంతో పలు వార్డుల్లో అయోమయ పరిస్తితి నెలకొందని, 2002 ఓటర్ లిస్ట్ లో ఉన్న ఓటర్లు మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారని అవి కూడా తప్పులతడకగా ఉందని వాటిని తక్షణమే పున పరిశీలించాలని కోరారు. 2002 మ్యాపింగ్ సక్రమంగా లేదని తక్షణమే మార్పు చేయాలని డిమాండ్ చేశారు. కొందరికి లింకు దొరక్క ఓటర్లు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే లింకును పునరుద్దించాలని కోరారు. సర్ గడువును మరో నెల రోజులు పొడిగించాలని బి ఎల్ ఓ బి ఎల్ ఎ సరైన శిక్షణ అందించి ఓటర్ లిస్ట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. బిఆర్ఎస్ ఓట్లు సవరించేందుకు బీఆర్ఎస్ బిఎల్ఎలు ప్రతి ఇంటికి వచ్చి పారాలను పూర్తి చేస్తారని ఓటర్లు ఎలాంటి గందరగోళానికి గురికావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వనమా విశ్వేశ్వర రావు, కట్టా కృష్ణార్జునరావ్, బానోతు మనిషా లక్ష్మి , మాజీ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, అప్పం సురేష్, నూకల ప్రసాద్ రావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మిట్టపల్లి కిరణ్ కుమార్, కట్టా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పాత్రికేయవృత్తి ఎంతో మహోన్నతమైనది





**ఖమ్మం, నేటి శుభోదయ :**
సమాజంలో పాత్రికేయ వృత్తి ఎంతో మహోన్నతమైనదని, ప్రజలను చైతన్యపరిచే శక్తి జర్నలిస్టులకే ఉన్నదని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఇల్లందులోని విజ్ఞాన్ విద్యాసంస్థలో 'నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన ప్రత్యేక సదస్సులో విశిష్టవక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల సేవలు అమూల్యమని అన్నారు. ప్రజాసమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తూ, పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న జర్నలిస్టుల పాత్ర అభినందనీయమని ప్రశంసించారు. సామాజిక సేవకు పాత్రికేయ వృత్తి అద్భుతమైన అవకాశమని, దీన్ని సద్వినియోగం చేసుకునే బాధ్యత జర్నలిస్టులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాల నుంచి ఒక జీవనదిలా ప్రవహిస్తున్న జర్నలిజానికి ప్రజల నుండి విశేషమైన ఆదరణ లభిస్తోందని అన్నారు. ఈ రంగంలో కొత్తగా చేరుతున్న పాత్రికేయులు తమ వృత్తి నైపుణ్యాన్ని, భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు జర్నలిస్టులు స్నేహితులేనని తెలుపుతూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తే జర్నలిస్టులకు ఎంతో ఆత్మసంతృప్తి కలుగుతుందని ఆయన అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న జర్నలిజం రానున్న కాలంలో ఎన్నో విజయాలు సాధించాలని, ప్రజాస్వామ్యంలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు మేలు జరగాలని సీనియర్ జర్నలిస్టు ఎస్ వి సూర్యనారాయణ ఆకాంక్షించారు. ఈ సమావేశాన్ని ముగిస్తూ విజ్ఞాన్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ "ప్రభుత్వం ఉండి పత్రికారంగం లేని సమాజం కావాలా లేక పత్రికా రంగం ఉండి ప్రభుత్వం లేని సమాజం కావాలా అని నన్ను అడిగితే నేను రెండో దాన్నే ఎంచుకుంటాను " అన్న అమెరికా మాజీ అధ్యక్షుడు థామస్ జెఫర్సన్ మాటలు సమకాలీన ప్రపంచంలో జర్నలిజం ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయని స్పష్టంచేసారు.

## ముషీర్ నగర్ గ్రామంలోని ఘనంగా సితల పండుగ



**నిజామాబాద్, నేటి శుభోదయ :**
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం ముషీర్ నగర్ గ్రామంలోని సితల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. వానలు బాగా కురవాలని పాడిపంటలు బాగుండాలని సీత్లా పండుగ అనేది బంజారా సమాజానికి చెందిన ముఖ్యమైన సంప్రదాయ పండుగ. ఈ పండుగలో సీత్లా భవాని అమ్మవారిని పూజించి గ్రామ ప్రజలు, పశువులు, కుటుంబ సభ్యులు వ్యాధులు, అంటువ్యాధులు మరియు కష్టాల నుంచి రక్షణ పొందాలని ప్రార్థిస్తారు. ఈ పండుగను సాధారణంగా ఆషాఢ మాసంలో (జూలై) జరుపుకుంటారు. "సీత్లా పండుగ బంజారా సమాజం యొక్క పవిత్రమైన పండుగ. ఈ రోజున సీత్లా భవాని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి, గ్రామం, కుటుంబం మరియు సుఖశాంతి కలగాలని ప్రార్థిస్తారు. సంప్రదాయ నృత్యాలు, పాటలు, ప్రత్యేక నైవేద్యాలతో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు."ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు నాయక్ నౌసులాల్ నాయక్ భూపతి నాయక్ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ యువజన జనరల్ కార్యదర్శి గజల్ నాయక్ రవీందర్ నాయక్ దర్యానాయక్ రామ్చందర్ నాయక్ సంతోష్ నాయక్ సురేష్ నాయక్ నితిన్ నాయక్ బిక్య పూజారి తదితరులు పాల్గొన్నారు

## పార్టీలు వేరైనా మానవత్వం ఒక్కటే!



**తలకొండపల్లి, నేటి శుభోదయ :**
ఆనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని కామినేని హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ వార్డు సభ్యులు గొర్రె మల్లేష్‌కు అదే గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పాలకవర్గం,బిఆర్ఎస్, బిజెపి నాయకులు మరియు యువకులు అండగా నిలిచారు.మల్లేష్‌కు మెరుగైన వైద్యం అందాలనే ఉద్దేశంతో వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్, బిజెపి నాయకులు తమ వంతు సహాయంగా రూ. 45,000 (నలభై ఐదు వేలు) ఆర్థిక సహాయాన్ని సేకరించారు.ఈ మేరకు బుజూరి అంజన్ రెడ్డి,మొగిలిశెట్టి జగన్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు కలిసి హైదరాబాద్‌లోని ఆసుపత్రికి వెళ్లి మల్లేష్‌ను పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు.అనంతరం సేకరించిన రూ. 45,000 నగదును మల్లేష్ భార్యకు అందజేసి, తమ మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ ఉప సర్పంచ్ చంద్ర శేఖర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,నాయకులు,యువకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ సాధించిన స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థిని బి.రిషిత




**ఖమ్మం, నేటి శుభోదయ :**
స్థానిక శ్రీనగర్‌కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థిని బొడ్డు రిషిత తండ్రి. నరసింహారావు క్లాసికల్ నైట్ భరతనాట్యం, కూచిపూడి నాట్యం వరల్డ్ రికార్డు కాంపిటిషన్‌లో పాల్గొని 30 నిమిషాలు నిర్విరామంగా కూచిపూడి నాట్యం చేసి విజయాన్ని సాధించి యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డు లో తన పేరు నమోదు చేసుకుని గోల్డెన్ రికార్డు వారి చేతుల మీదుగా సర్టిఫికెట్, మెడల్‌తో సత్కరించారు. ఈ అభినందన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం నుండే విద్యతో పాటు వివిధ కళలపై ఉన్న ఆసక్తికి అనుగుణంగా వారికి నిష్ణాతులైన మాస్టర్స్‌చే నైపుణ్య శిక్షణ ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డు వారు నిర్వహించిన క్లాసికల్ నైట్ ఇన్ మన ఖమ్మం భరతనాట్యం, కూచిపూడి డాన్స్ వరల్డ్ రికార్డు అటెంప్ట్‌లో బి.రిషిత కూచిపూడి నాట్యంతో 30నిమిషాలు నిర్విరామంగా నాట్యం చేసి తన సత్తా చాటి యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డు సాధించడం చాలా గొప్ప విషయం అంటూ భవిష్యత్తులో గిన్నీస్ రికార్డు సాధించాలని ఆశీర్వదిస్తూ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం విజయ డెయిరీ ప్యాకింగ్ పునరుద్దరణ చేయాలి



**ఖమ్మం , నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాల సేకరణ విజయ డెయిరీ ప్యాకింగ్ పునరుద్దరణ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, అధ్యక్షులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం బృందం మూతబడిన విజయ డెయిరీ ప్యాకింగ్ యూనిట్ ను పరిశీలించింది.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ గత ఏభై సంవత్సరాల నుంచి విజయవంతంగా రైతుల నుండి పాల సేకరణ లో విజయం సాధించిన విజయ డెయిరీ ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మూత వేసే ఆలోచన చేయడం సరికాదని అన్నారు. గతంలో ఏభై వేల మంది రైతులు నుంచి ఇరవై ఐదు వేల నుంచి ముఫై వేల లీటర్ల పాలు సేకరణ చేసిన ఖమ్మం విజయ డెయిరీ నేడు ఏడు వేల నుంచి ఎనిమిది వేల లీటర్ల సేకరణ కి పడిపోయింది అని అన్నారు. పాల సేకరణ ఎందుకు తగ్గి పోయింది అని విశ్లేషణ చేసి లోపాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కారం చేయాలి అలా కాకుండా ఖమ్మం విజయ డెయిరీ ప్యాకింగ్ యూనిట్ మూత వేసి ఖమ్మం నుంచి ఏడు వేల లీటర్ల పాలు హైదరాబాద్ కు తరలించి అక్కడ ప్యాకింగ్ చేసి తిరిగి ఖమ్మం తీసుకుని వచ్చి విక్రయం చేయడం మరింత ఆర్థిక భారం పడుతుంది అని అన్నారు. ఖమ్మం డైరీ లో పని చేస్తున్న నలభై మంది సిబ్బంది బజారు న పడ్డే అవకాశం ఉంది అని అన్నారు.ప్రభుత్వం లీటరు కు ప్రకటించిన నాలుగు రూపాయలు బోనస్ ఇవ్వకపోగా రైతులకు వారం వారం చెల్లించే పాల బిల్లులు నెల, రెండు నెలలు కు చెల్లించడం మూలం గా రైతులు ప్రభుత్వ డైరీ కి కాకుండా ప్రైవేటు పాల డైరీ ల వైపు మొగ్గు చూపుతున్నారు అని అన్నారు. విజయ డెయిరీ పాల సేకరణ లో లోపాలను సరిదిద్ది రైతులను ఆకర్షించే ప్రయత్నం చేయాలి అని డిమాండ్ చేశారు. విజయ డెయిరీ భూములను కబ్జా చేయాలనే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు చిలకల్ల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బోడేపూడి వీరభద్రం, వేదగిరి మురహరి, వీరాస్వామి, కృష్ణ పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం మిస్ట్ బస్‌స్టాండ్ల ప్రారంభం



**ఖమ్మం, నేటి శుభోదయ** ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిస్ట్ బస్‌స్టాండ్లను మంగళ వారం ప్రారంభించారు.ఎండ తీవ్రత నుంచి ప్రయాణికులకు ఉపశమనం కల్పిస్తూ, బస్సుల కోసం వేచి ఉండే సమయంలో చల్లదనాన్ని అందించేలా ఈ మిస్ట్ బస్‌స్టాండ్లను ఆధునిక సౌకర్యాలతో, పర్యావరణహిత నిర్మాణ శైలిలో రూపొందించారు. పచ్చదనంతో పాటు మిస్ట్ స్ప్రే వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాసరావు, డిప్యూటీ ఈఈ ధరణి, ఏఈ యాకుబ్ వలి పాల్గొని మిస్ట్ బస్‌స్టాండ్లను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి, ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు, రైతులు ఆందోళన చెందవద్దు

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లు, ఎరువుల విక్రయ కేంద్రాల్లో రైతులకు అవసరమైన మేరకు యూరియా, ఇతర ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.మంగళవారం మధిర నియోజకవర్గంలోని దెందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఎరువుల గోడౌన్, విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్లలో ఉన్న యూరియా, డీఏపీ, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లలో నమోదైన వివరాలతో సరిపోల్చి తనిఖీ చేశారు. ఇప్పటివరకు వచ్చిన ఎరువుల పరిమాణం, రైతులకు పంపిణీ చేసిన బస్తాల సంఖ్య, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వలు, రానున్న సరఫరాల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వానాకాలం సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని, ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో సరఫరా వ్యవస్థను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా బుకింగ్ యాప్ విధానం పారదర్శకమైన ఎరువుల పంపిణీకి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జిల్లాతో పాటు మండలాల వారీగా యూరియా నిల్వల వివరాలు కూడా యాప్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.నానో యూరియా వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని, ప్రయోగాత్మకంగా కొంత విస్తీర్ణంలో ఉపయోగించి ఫలితాలను పరిశీలించాలని సూచించారు.వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు పంట అవసరానికి తగిన మోతాదులోనే ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించాలని రైతులను కలెక్టర్ కోరారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆర్డీవో ఖమ్మం శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియా నివారణకు చర్యలు



**ఏన్కూర్, నేటి శుభోదయ :** మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో ఫైలేరియా (బోదకాలు) వ్యాధిని ముందస్తుగా గుర్తించి నివారించే లక్ష్యంతో టీఏఎస్ (ట్రాన్స్‌మిషన్ అసెస్‌మెంట్ సర్వే) రక్త పరీక్షలను మంగళవారం నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి, మండల వైద్యాధికారి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన కుటుంబాలకు చెందిన 110 మంది సభ్యుల నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు.ఈ సర్వే ద్వారా గ్రామంలో ఫైలేరియా వ్యాధి వ్యాప్తి పరిస్థితిని అంచనా వేసి, అవసరమైన నివారణ చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్ఓ అధికారి డాక్టర్ శిరీష, వేణు, హెల్త్ ఎగ్జిక్యూటివ్ గోపాలకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ దుర్గాప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ వెంకట్‌రమణ,స్వాతి, నిర్మలతో పాటు ఆశా కార్యకర్తలు సామ్రాజ్యం, సుజాత, విజయ పాల్గొన్నారు

# కేశంపేటలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించి, వివిధ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలు మండల అధ్యక్షులు చిర్ర శ్రీను మాదిగ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. మంద కృష్ణ మాదిగ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పుట్టొనిగూడ కిష్టయ్య, మంగళగూడెం కృష్ణయ్య, మెతుకుపల్లి యాదయ్య, ఎద్దు కేశవులు, చౌలపల్లి లక్షణ్, సిలివేరు మల్లయ్య, డోల రాజు, చిర్ర రమేష్, దోమ హరి, తర్ర మల్లేష్, బోడ రాజేష్, చిర్ర ప్రభాకర్, బోడ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంజాయి దశరథ్, గ్యార సురేష్, గొప్పని భీమయ్య, తాగురం రామ్‌చంద్రయ్య, నాగిళ్ల శంకర్, ఆల్వాల్ నర్సింహా, సునీల్, దిద్దెల శివకుమార్, ముత్యాల రమేష్, మామిడి కార్తీక్, మల్లేష్, రవికుమార్, బోడ నవీన్‌తో పాటు కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమాగాళ్ల రమేష్, నిర్దవెల్లి సర్పంచ్ భాస్కర్, కోడూరు రాములు, బీసా కరుణాకర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్వాల్ గ్రామంలో ఘనంగా ఎంఆర్పీఎస్ జెండా ఆవిష్కరణ



**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండలంలోని అల్వాల్ గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) ఆధ్వర్యంలో 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండాకు వందనం చేశారు.ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు మెతుకుపల్లి యాదయ్య మాట్లాడుతూ,, మాదిగల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సముచిత రిజర్వేషన్ల అమలు కోసం ఎంఆర్పీఎస్ ఎన్నో ఏళ్లుగా నిరంతరం ఉద్యమం చేస్తోందని అన్నారు. ఉద్యమ లక్ష్యాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని, యువత సామాజిక చైతన్యంతో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం కాకునూరి ఆంజనేయులు, వాడాల నరసింహ, మెతుకుపల్లి రాములు, కాకునూరి రమేష్ మాట్లాడుతూ, మాదిగ సమాజ ఐక్యతే ఉద్యమానికి బలమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి, రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం అందరూ కలిసి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమం ముగింపులో నాయకులు, కార్యకర్తలు ఎంఆర్పీఎస్ జెండాకు వందనం చేసి ఉద్యమ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం "జై భీమ్", "జై ఎంఆర్పీఎస్" నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

# పేదల కంటి వెలుగుకు భరోసాగా సుంకిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి




**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో దేవకి గార్డెన్ లో నిర్వహిస్తున్న ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి.నాలుగు రోజుల వ్యవధిలో...3,200 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా,1820 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా,1,178 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు,112 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు,ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన...ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,వైద్య బృందంతో సమావేశమై శిబిరం నిర్వహణ,మొదటి రోజు కంటి శుక్లాల సర్జరీలపై సమీక్ష నిర్వహించి,కంటి శుక్లాల శస్త్రచికిత్సల ఏర్పాట్లను పరిశీలించారు,ప్రజలకు అందుతున్న ఉచిత వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు,పేషెంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు,అనంతరం మాట్లాడుతూ...మంగళవారం నుంచి కంటి శుక్లాల ఉచిత శస్త్రచికిత్సలు ప్రారంభించడం ద్వారా పేద ప్రజలకు ఖరీదైన సర్జరీల ప్రక్రియను ఉచితంగా మన కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు అందించాలనే సంకల్పంతో ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిని అందుబాటులోకి తెచ్చామని,ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే సంకల్పంతో ఐక్యత ఆరోగ్య భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు,ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన తమపై మరింత బాధ్యతను పెంచిందని,భవిష్యత్తులో ఇంకా పెద్ద ఎత్తున గ్రామాల్లో ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు.(నాల్గవ రోజు) దాదాపు 1000 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా630 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహ 382 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ 30 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక ఈనెల 10వ తారీఖు తో ముగియనున్న కంటి పరీక్షలు,12వ తారీఖు వరకు కంటి ఆపరేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు,శిబిరాన్ని సంధించిన పలువురు గ్రామాల సర్పంచ్‌లు,ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ...సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అభినందించారు,గ్రామీణ నిరుపేదలకు ప్రముఖ వైద్యుల సేవలను ఉచితంగా అందించడం గొప్ప సేవ అని కొనియాడారు,కంటి పరీక్షలు, ఉచిత కంటి అద్దాలు, ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించడం ద్వారా వేలాది కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతోందని పేర్కొన్నారుఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని కోరుతూ,ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో...సర్పంచ్‌లు వీరేష్,మల్లేష్,దాస్ నాయక్,కళ్యాణ్ నాయక్,ఉపసర్పంచ్‌లు రమేష్ యాదవ్,మాజీ సర్పంచ్ లు బాల్ రాజ్,నరేందర్ గౌడ్,శ్రీరాములు,మాజీ ఉప సర్పంచ్ లు హట్య నాయక్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు,యాదయ్య,విజయ్ కుమార్,శ్రీపతి,శేఖర్,బాస్కర్,సాయి కిరణ్ మరియు శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం
# 50 మంది ప్రాణాలు కాపాడిన ఆర్టిసి డ్రైవర్

**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండల కేంద్రం వద్ద సాంకేతిక లోపంతో ఆగిపోయిన ఆర్టీసీ బస్సు మృత్యువు అంచుల దాకా వెళ్లి ప్రాణాల ను కాపాడిన ఆర్టీసీ డ్రైవర్ప్రయాణికుల అందించిన వివరాలు.... భద్రాచలం నుండి ఖమ్మం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఏన్కూర్ సమీపంలో టాగూర్ కల్యాణ మండపం సమీపంలో కి రాగానే సాంకేతిక లోపానికి గురైంది. బస్ స్టీరింగ్ ఒక్కసారిగా స్ట్రక్ కావడంతో డ్రైవరు అప్రమత్తంగా వ్యవహరించి సుమారు 50 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడగలిగారు. క్షణాల్లో ప్రమాదం సంభవించే పరిస్థితి ఏర్పడిన డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును అదుపులోకి తీసుకొచ్చి సురక్షితంగా నిలిపివేయడంతో అందరూ ఊపిరి పిలుచుకున్నారు. ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం, గాయాలు జరగ లేదు. ఆర్టీసీ అధికారులు సమాచారం అందుకొని బస్సును పరిశీలించిన అనంతరం ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సమయానికి డ్రైవర్ చూపిన చాకచక్యంతో పెద్ద ప్రమాదం తప్పిందని, డ్రైవర్ సమయ స్ఫూర్తి కి ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.





# వనమహోత్సవ సంబురాలలో రాష్ట్ర డిజిపితో
# గీతాంజలి విద్యార్థులు



**ఖమ్మం, నేటి శుభోదయ :** స్థానిక శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో మంగళవారం జరిగిన వన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి. వి. ఆనంద్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా డిజిపి సి.వి ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలను విరివిగా నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని విద్యార్థులను కోరారు. ప్రతి విద్యార్థి సంవత్సరానికి ఒక మొక్క నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ విషయంపై విద్యార్థులు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో గీతాంజలి పాఠశాల డైరెక్టర్ టి. అరుణ్ పాల్గొన్నారు.

# నాగారం గ్రామ చేనేత కార్మిక సహకార సంఘం
# అధ్యక్షుడిగా దాసరి బిక్షపతి

**ఖమ్మం, నేటి శుభోదయ :** హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామంలో చేనేత కార్మిక సహకార ఉత్పత్తి విక్రయదారుల సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఎన్నికల అధికారి జిల్లా కో–ఆపరేషన్ సొసైటీ, మరియు ఎన్నికల అధికారి కృష్ణవేణి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దాసరి బిక్షపతి, ఉపాధ్యక్షుడిగా మోతె రఘుపతి,కార్యదర్శిగా వావిలాల రాజసమయ్య, కోశాధికారిగా గాజర్ల రాజేందర్, చెక్ పవర్ గా మెండు రాజేందర్, సామల మహేందర్, డైరెక్టర్స్, కాంబత్తుల సాంబయ్య, మంత్రి మహేశ్వరి, దాసరి రాజమణి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దాసరి బిక్షపతి మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు సంఘం బలోపేతానికి సభ్యుల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సంఘం నాయకులు శాలువాలు, పూలమాలతో 'సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఎంపిడీఓ ఆఫీస్ లో 'సిర్' (SIR) ఎన్యూమరేషన్ ఫామ్పై అవగాహన! -

**తలకొండపల్లి తాసిల్దార్ రమేష్-తలకొండపల్లి తాసిల్దార్ రమేష్**



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) కార్యాలయంలో తహసిల్దార్ ఆధ్వర్యంలో మంగళవారం ఒక ముఖ్యమైన అవగాహన సదస్సు నిర్వహించారు. 'సిర్' (SIR) ఎన్యూమరేషన్ ఫామ్ను ఎలా భర్తీ చేయాలో వివరించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో తలకొండపల్లి తహసిల్దార్ పాల్గొని, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందితో పాటు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, ఏపీఎం (APM), ఏపీఓ (APO), ఐసీడీఎస్ (ICDS) సూపర్వైజర్లకు ఫామ్ నింపే విధానంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఫామ్ పూరించేటప్పుడు ఎలాంటి తప్పులు దొర్లకుండా,ఖచ్చితమైన సమాచారాన్ని ఎలా నమోదు చేయాలో ఆయన క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి తహసిల్దార్ రమేష్ తో పాటు స్థానిక ఎంపిడిఓ సీత రావమ్మ, ఎంపీఓ (MPO), రెవెన్యూ ఇన్స్పెక్టర్ (RI), ఏపీఓ, ఏపీఎం మరియు ఇతర ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమావేశంలో పాల్గొన్న తెలంగాణ కరాటే బూడోకాన్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ సభ్యులు

**ఖమ్మం, నేటి శుభోదయ :** తెలంగాణ కరాటే బూడోకాన్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా బి చంద్రశేఖర్ రెడ్డి నియమితులైనారు. రాజేంద్రనగర్ లో జరిగిన అసోసియేషన్ సమావేశంలో రాష్ట్ర స్థాయి కమిటీ ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ చైర్మన్ గా హైకోర్టు అడ్వకేట్ గా పని చేస్తున్న వి పట్టాభి, వైస్ చైర్మన్ గా ఎం రాజ్ గోపాల్అను నియమించారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్(వరంగల్, నైని సదానందం (హన్మకొండ), సయ్యద్ అబ్దుల్ ఖాధర్ హుస్సేనీ, మహ్మద్ సలీం జావీద్, ఎన్వి రెడ్డి, హరినాథ్, దినేశ్ (వరంగల్)లు నియమితులైనారు. ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ జహంగీర్, సంయుక్త కార్యదర్శులుగా మల్లేశ్, బి రవిందర్, ఆర్ దుర్గా ప్రసాద్, కోశాధికారి గా పూర్ణిమ రామమూర్తి లు నియమితులైనారు. కార్యవర్గ సభ్యులుగా జి యాదయ్య (నల్గొండ), పాశం దేవయ్య (జనగాం). శంకర్ (వరంగల్), శ్రీనివాస్ శెట్టి (వనపర్తి), బి ముఖేశ్ కుమార్ (హైదరాబాద్), బి వీర్ కుమార్ (నిజామాబాద్), ఖాధర్ (హైదరాబాద్) లు నియమితులైనారు.



# అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల
# మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, నేటి శుభోదయ :** నగరంలో 58వ డివిజన్ బిసి కాలనీలో ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రెయిన్ల పనులకు మంగళవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, నగరంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నగరంలో ప్రజలకు మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువాళ్ళా దుర్గాప్రసాద్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి నిదర్శనం..
# నిరుపేద కుటుంబానికి చేయూత

**కేశంపేట, నేటి శుభోదయ :** సమాజంలో ఆపదలో ఉన్న వారికి చేయూతనందించడం నిజమైన సేవకు నిదర్శనం. అలాంటి మానవత్వాన్ని చాటుతూ తొమ్మిదిరేకుల గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి పేద కుటుంబానికి అండగా నిలిచారు.తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన బ్యాగరి సావిత్రి, కేశవులు దంపతుల కుమార్తె భార్గవి వివాహం ఈరోజు (జూలై 8) జరగనున్న విషయం తెలుసుకున్న సర్పంచ్, వారి ఇంటికి వెళ్లి సారె చీరతో పాటు రూ.పది వేలు నగదు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సర్పంచ్కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ,, పేదింటి ఆడబిడ్డల వివాహాలకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. గ్రామంలో ఎవరైనా అవసరంలో ఉన్నట్లు తెలిసిన వెంటనే వారికి తన వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, సేవాభావంతో ముందుకు సాగుతానని తెలిపారు.సర్పంచ్ చేసిన ఈ సహాయాన్ని గ్రామస్థులు అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, వార్డు సభ్యులు గుత్తి చంద్రయ్య, పోగుల నర్సింలు, నరేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టిరెడ్డి వెంకట్ రెడ్డి, గుత్తి శేఖర్, నిరంజన్, శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, మురళీధర్ గౌడ్, పాండు, మల్లయ్య, మాధవయ్య, దాసరి రవి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం



**ఖమ్మం, నేటి శుభోదయ :** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గత తొమ్మిది రోజులుగా సాగుతున్న నాభిశిలా పండగ ఉత్సవాలు, గ్రామ దేవతల పండుగ అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకను కళ్లారా చూసేందుకు పాములపర్తితో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా బీజేపీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు తాడూరి సరితా – మహేష్ గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అమ్మవారి దయతో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు బాగా పండాలని, గ్రామం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొని ఈ గ్రామ పండుగను ఇంతటి ఘనంగా విజయవంతం చేసినందుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మురికి అరుణ – శ్యామ్ సుందర్ రావుల సహకారంతో భక్తులందరికీ భారీగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాములపర్తి గ్రామ పెద్దలు, గౌడ సంఘం ప్రతినిధులు, సభ్యులు, గ్రామ యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## పట్టుదలతో చదివితే విజయం సాధించవచ్చు



**బోనకల్, నేటి శుభోదయ :** బోనకల్, జూలై 7: నేటి పోటీ ప్రపంచంలో లక్ష్య సాధనకు కష్టపడి చదవడం, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసమే విజయానికి మూలమని బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి భానుతు కొండ అన్నారు. బోనకల్ మండలానికి చెందిన కలవల సుప్రజ జాతీయ వైద్య అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ఆమెను అభినందిస్తూ ఆయన ఈ మేరకు పేర్కొన్నారు.విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన విద్యార్థులు దేశంలో వైద్య వృత్తిని నిర్వహించేందుకు నిర్వహించే జాతీయ స్థాయి వైద్య అర్హత పరీక్షలో సుప్రజ విజయం సాధించడం విశేషమని అన్నారు. ఈ విజయం ఆమె వ్యక్తిగత విజయమే కాకుండా బోనకల్ మండలానికి, విద్యార్థి సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.ప్రస్తుత కాలంలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు లక్ష్యంపై స్పష్టతతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, నిరంతర సాధనను అలవాటు చేసుకుంటే ఎలాంటి పోటీ పరీక్షలోనైనా విజయం సాధించవచ్చని భానుతు కొండ సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి జాతీయ స్థాయిలో తమ ప్రతిభను నిరూపిస్తున్నారని, అలాంటి విజయాలు మరెందరో యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.కలవల సుప్రజ సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కలవల సుప్రజ మాట్లాడుతూ, తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం, నిరంతర కృషియే కారణమని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని కష్టపడి చదివితే విజయం తప్పక సాధ్యమవుతుందని అన్నారు. వైద్య రంగంలో నిబద్ధతతో సేవలందిస్తూ సమాజానికి ఉపయోగపడే వైద్యురాలిగా ఎదగడమే తన ఆశయమని పేర్కొన్నారు.విద్యార్థులు అపజయాలకు భయపడకుండా వాటిని విజయానికి మెట్టుగా భావించి ముందుకు సాగాలని, చదువే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తివంతమైన ఆయుధమని పలువురు విద్యావేత్తలు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం - బొబ్బిలి రామకృష్ణ





**నిజామాబాద్, నేటి శుభోదయ :** తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'ఇందిరా మహిళా శక్తి' (ఇందిరమ్మ మహిళా శక్తి) పథకం కింద నిజామాబాద్ జిల్లాలో అర్హులైన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో నగర డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,నగర మేయర్ ఉమారాణి,మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ....నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం ₹1.02 కోట్ల వ్యయంతో 1,700 కుట్టు మిషన్లను పంపిణీ చేస్తుండగా,అందులో కేవలం నిజామాబాద్ అర్బన్ (పట్టణ)నియోజకవర్గానికి 500 కుట్టు మిషన్లను కేటాయించి అర్హులైన లబ్ధిదారులకు అందించారన్నారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మైనారిటీ,నిరుపేద మహిళలు కుట్టుపని ద్వారా స్వయం ఉపాధి పొంది,ఆర్థికంగా స్థిరపడాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఉచిత కుట్టు మిషన్ల పంపిణీని చేపట్టిందని తెలిపారు.దీని నిర్వహణను నిజామాబాద్‌లోని ఎన్ఏసీ (NAC) సెంటర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని ఈ మిషన్లను లబ్ధిదారులకు అందజేశారు.ఈ పథకం కింద ఉచిత కుట్టు మిషన్ పొందాలనుకునే మహిళలు ఆన్‌లైన్ పోర్టల్(tgobmms.cgg.gov.in) ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.దరఖాస్తుదారులు 18 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు.కుట్టుపనిలో శిక్షణ పొందిన సర్టిఫికేట్ (ట్రైనింగ్ సర్టిఫికేట్) తప్పనిసరి.వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో ₹2 లక్షల కంటే తక్కువ ఉన్నవారే అర్హులని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోజన్న,కరీం,కోఆప్షన్ సభ్యులు నరేంధర్ సింగ్,ఖైసర్,అంతరెడ్డి విజయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంటు వ్యాధులకు అడ్డాగా మారిన ఖమ్మం టిజి ఆర్ టి సి బస్టాండ్



**ఖమ్మం, నేటి శుభోదయ :** టిజి ఆర్ టి సి ఖమ్మం బస్టాండ్ అంటు వ్యాధులకు అడ్డాగా మారి ఇరువైపుల దుర్వాసన, నడిరోడ్డు మీద మురుగుదొడ్ల నీళ్లు వస్తున్నాయి. వచ్చే పోయే వారు వాసన భరించలేక పోతున్నారని, తీవ్ర ఇబ్బంది పడ్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. మంగళవారం సిపిఐ ప్రజా ప్రతినిధి బృందం ఆ ప్రాంతాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ మురుగుదుడ్ల నీళ్లను అండర్ డ్రైనేజీ వ్యవస్థ తో బయటికి పంపేయాల్సింది పొయ్యి బహిరంగ మైన ప్రదేశాల్లో నిత్యం రద్దీగా వుండే రోడ్డు మీద నిలిచివుండటం బైపాస్ రోడ్డు నుంచి బస్టాండ్ వెనుక సరితక్లినిక్ వెళ్లే రోడ్డు మొత్తం ఒక ప్రక్క మున్సిపాల్టీ ట్రాక్టర్లు, చెత్త వాహనాలు, బస్టాండ్ వెనుక భాగంలో నిలపడం వల్ల దాని యొక్క వాసన, ఓ ప్రక్కన మసీదు వుండటం, అక్కడే కాలేజీలు హాస్టల్స్ వుండటం ప్రతి ఒక్కరికి ఇబ్బంది గా మారిందని ఆర్ టి సి అధికారులకు గతంలో కూడ చెప్పడం జరిగిందని వెంటనే ఆర్ టి సి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రజలను ఈ దుర్వాసన భారీ నుండి రక్షించాలని లేకపోతే అధికారులను ముట్టడిస్తామని సలాం హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివ రెడ్డి, షేక్ సైదా, జ్వల నర్సింహారావు, షేక్ చానా, దుర్గ నాధ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ సివి.ఆనంద్








**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రజలలో, విద్యార్థులు, వాహనదారులలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 'రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని' తెలంగాణ రాష్ట్ర డీజీపీ సివి. ఆనంద్ ప్రారంభించారు. వీటి ద్వారా ప్రాక్టికల్ డెమోలు, సైన్ బోర్డుల గుర్తింపు తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరిస్తూ. పలువురు వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో పోలీసుల భాగస్వామ్యం ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా నేలకొండపల్లి మండల ప్రజలు స్వచ్చందంగా ఏర్పాటు చేసుకున్న 253 సిసి కెమెరాలను పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి వర్చువల్ గా డీజీపీ ప్రారభించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన ప్రజలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ఎంఆర్పీఎస్ 32వ వసంతాల జెండా పండుగలో పాల్గొన్న సయ్యద్ సాదిక్ అలీ

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఎంఆర్పీఎస్ 32వ వసంతాల జెండా పండుగ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని రామన్నపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆరెంపల అంబేద్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ 32 సంవత్సరాలు పూర్తి చేసుకుని 33వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు.ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ 32 సంవత్సరాల క్రితం వరకు అరుంధతి సుతులు ఉన్నచోట, ధర్మదేవత కూడా ఉలికిపడుతున్న సందర్భమది. అటువంటి సమయాన, మంద కృష్ణ అనే యువ రక్తం, తన కులాన్ని నుదుటన ధరించి మందకృష్ణ మాదిగ అయి వెలివాడ బతుకులకు ధైర్యాన్ని నింపి దళిత సమాజానికి తిరుగులేని నాయకుడు అయ్యాడని సాదిక్ అలీ కొనియాడారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఎంఆర్పీఎస్ గత 32 సంవత్సరాలుగా చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఇదే ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఎస్సీ బీసీ మైనారిటీలు ఐక్యమై ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోజెడ్ల సూర్యం, గుత్తా నరేష్, షేక్ జానిమియా, పెంటు సాహెబ్, పీట్ల కృష్ణమూర్తి, మరికంటి శేఖర్, కీసరి నాగరాజు, మట్టే నాగేష్, దోసపాటి శ్రీను, ఆరెంపల అశోక్, కొండపల్లి సర్వయ్య, సంజీవరావు, మహేష్, గోపి, ఉప్పలయ్య, కరెంట్ అశోక్, ఉమారాణి, లక్ష్మి , మాజీ ఎంపీటీసీ దోసపాటి సృజన తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా నేరేడ్ మేట్‌లో ఘన నివాళులు



**నేరేడ్ మేట్, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంధమాల నాగభూషణం ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు,ఎమ్మార్పీఎస్ దండోరా 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నగరంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి,కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గంధమాల నాగభూషణం మాట్లాడుతూ...."గడచిన 32 ఏళ్లుగా మాదిగల హక్కుల కోసం,ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నిరంతరం పోరాడుతున్నారు.ఆయన నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు విజయవంతమయ్యాయి.కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో ఆయనను గౌరవించడం మాదిగ సమాజానికే గర్వకారణం.రాబోయే రోజుల్లో కూడా మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఎమ్మార్పీఎస్ దండోరాను మరింత బలోపేతం చేస్తాం.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు డప్పు నర్సయ్య,మాదిగ సంగేమ్ కిష్టయ్య,మాదిగ నక్క రాజేందర్,మాదిగ మొట్టల దీపక్,మాదిగ బోర్గం మాజీ సర్పంచ్ చిట్టి సాయరెడ్డి,గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షులు నర్సారెడ్డి,కురుమ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శాస్త్రి,శ్రీధర్,గంగపుత్ర సంఘం అధ్యక్షులు తోపారం శేఖర్,భాస్కర్,పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్,మాదిగ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదినం, ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నిజామాబాద్ , నేటి శుభోదయ :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంధమాల నాగభూషణం ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు,ఎమ్మార్పీఎస్ దండోరా 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నగరంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి,కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గంధమాల నాగభూషణం మాట్లాడుతూ...."గడచిన 32 ఏళ్లుగా మాదిగల హక్కుల కోసం,ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నిరంతరం పోరాడుతున్నారు.ఆయన నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు విజయవంతమయ్యాయి.కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో ఆయనను గౌరవించడం మాదిగ సమాజానికే గర్వకారణం.రాబోయే రోజుల్లో కూడా మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఎమ్మార్పీఎస్ దండోరాను మరింత బలోపేతం చేస్తాం.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు డప్పు నర్సయ్య,మాదిగ సంగేమ్ కిష్టయ్య,మాదిగ నక్క రాజేందర్,మాదిగ మొట్టల దీపక్,మాదిగ బోర్గం మాజీ సర్పంచ్ చిట్టి సాయరెడ్డి,గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షులు నర్సారెడ్డి,కురుమ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శాస్త్రి,శ్రీధర్,గంగపుత్ర సంఘం అధ్యక్షులు తోపారం శేఖర్,భాస్కర్,పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్,మాదిగ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




# సురక్షా మిత్రతో గ్రామ భద్రతకు బలోపేతం



**నిజామాబాద్, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ డీజీపీ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బండెన్‌కిచర్ల గ్రామంలో సురక్షా మిత్ర కార్యక్రమంతో పాటు సైబర్ భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు సురక్షా మిత్ర కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచడం, పోలీసులకు సమాచార సహకారం అందించడం, గ్రామ స్థాయిలో నేరాల నివారణలో సురక్షా మిత్రల పాత్ర కీలకమని తెలిపారు.అలాగే ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు, ఓటీపీ మోసాలు, కేవైసీ అప్‌డేట్ పేరుతో మోసాలు, ఫేక్ లింకులు, క్యూ ఆర్ కోడ్ స్కామ్‌లు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మోసాలు, పెట్టుబడులు–ట్రేడింగ్ మోసాలు, సోషల్ మీడియా ఖాతాల హ్యాకింగ్, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్, లోన్ యాప్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎవరితోనూ ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ, యూపీఐ పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్, లింకులు, యాప్‌లను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.గ్రామ స్థాయిలో పోలీస్–ప్రజల సమన్వయాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా సురక్షా మిత్ర వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేశారు. ఈ గ్రూపుల ద్వారా సైబర్ భద్రత, నేరాల నివారణ, ప్రజా భద్రతకు సంబంధించిన అత్యవసర సమాచారాన్ని వేగంగా ప్రజలకు చేరవేయనున్నట్లు తెలిపారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే గోల్డెన్ అవర్‌లో స్పందించడం అత్యంత కీలకమని, ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని లేదా www.cybercrime.gov.in□ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. అలాగే సమీప పోలీస్ స్టేషన్‌ను వెంటనే సంప్రదించాలని కోరారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సురక్షితమైన డిజిటల్ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, సురక్షా మిత్ర కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పోలీసులకు సహకరించాలని కుల్కచర్ల పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచింది ఎమ్మార్పీఎస్ : ఎమ్మార్పీఎస్ మండల కమిటీ

**వరంగల్, నేటి శుభోదయ :**
హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, సంస్థ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను సైతం ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ గత 32 సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ఉద్యమ లక్ష్యాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రేవూరి జలంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత దయ్యాల శ్యామ్ మాదిగ మాజీ మండల అధ్యక్షులు మంద రవి మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల కార్యదర్శి వేల్పుల గణేశ్ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు, సంగే మహేందర్ మాదిగ (దళిత రత్న అవార్డు గ్రహీత), బరుపట్ల కిరీటి, తనుగుల సందీప్ మాదిగ (వార్డు సభ్యులు తనుగుల సునీత మాదిగ, మంద విజయ మాదిగ,) పెరుమండ్ల శ్రీను మాదిగ, అర్షం సుధాకర్ మాదిగ (మండల ఉపాధ్యక్షుడు),అర్షం అనిల్ మాదిగ (నీరుకుళ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు), అర్షం పవన్ మాదిగ (సోషల్ మీడియా అధ్యక్షుడు)తో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సంప్రదాయ పద్ధతిలో గిరిజనుల సీత్ల పండుగ

## : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి

**ఖమ్మం, నేటి శుభోదయ :**
సంప్రదాయ పద్ధతిలో గిరిజనుల సీత్ల పండుగను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి పేర్కొన్నారు. సీత్ల పండుగను పురస్కరించుకుని ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా గ్రామంలో, కారేపల్లి మండల తులిశ్య తండాలో, రఘునాథ పాలెం మండలం శివాయిగూడెం లో స్థానిక మహిళలు, గ్రామల పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా సిరి సంపదలతో వర్ధిల్లాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు, పెద్దలు, యువతి యువకులు పాల్గొన్నారు.



## సామినేని రామారావు హత్య కేసుపై ముఖ్యమంత్రి హామీకి భిన్నంగా డిజిపి ప్రకటన



**ఖమ్మం, నేటి శుభోదయ**

ఖమ్మం సిపిఎం రాష్ట్ర నాయకుడు రైతు సంఘం నేత సామినేని రామారావు హత్యకు గురై ఎనిమిది మాసాలు గడిచినా ఇంత వరకు హంతకులను పోలీసులు పట్టుకోవడంలో విఫలమైనారు. దీనిపై గత డిజిపిని, ముఖ్యమంత్రిని సిపిఎం రాష్ట్ర నాయ క త్వం, రామారావు కుటుంబ సభ్యులు కలిశారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ హత్య కేసులోని నేరస్తులను పట్టుకోవటానికి ప్రత్యేకంగా "సీట" ఏర్పాటు చేస్తానని స్పష్టంగా హామీ ఇచ్చారు. అప్పటికప్పుడే ఆదేశాలు ఇచ్చారు. ఇచ్చి నెల పదిహేను రోజులైనా అది కార్యరూపం దాల్చలేదు. మంగళవారం నాడు ఖమ్మం పర్యటనకు వచ్చిన తెలంగాణ డిజిపి సివి.ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ ప్రకటన రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఇచ్చిన హామీకి, ప్రకటనకు విరుద్ధమైనది. ముఖ్యమంత్రి ఆదేశాలు కాకుండా డిజిపి మరెవరో ఆదేశాలు పాటిస్తున్నట్లుగా ఉంది. ఈ విషయంపై ఈనెల 9వ తేదీన ఖమ్మం వచ్చే ముఖ్యమంత్రి స్వయంగా, స్పష్టంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 8 నెలలుగా హంతకులను పట్టుకోలేని ఖమ్మం జిల్లా పోలీసులతోనే టీమ్ ఏర్పాటు చేయటం అంటే. ఈ హత్యకేసును మరింత జాప్యం చేయటం, పరోక్షంగా హంతకులను కాపాడటానికేనని తేటతెల్లం అవుతుంది. డిజిపి వెంటనే సీట్ ఏర్పాటు చేసి హత్య చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టాలి. వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ హత్యలో స్థానిక కాంగ్రెస్ వాళ్ళ ప్రమేయం లేకపోతే నేరస్తులు వెంటనే దొరికిపోయేవారనే విషయం అందరూ చర్చించుకుంటున్నారు. డిజిపి జిల్లా పోలీసులతో టీమ్ ఆలోచన విరమించుకోవాలి. ముఖ్యమంత్రి హామీని అమలు చేయాటానికి సీట్ ఏర్పాటు చేయాలి. లేకుంటే ప్రజాస్వామ్య యుతంగా మా పోరాటం కొనసాగుతుందని నున్నా నాగేశ్వరరావు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**షాద్నగర్ , నేటి శుభోదయ :**

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో సీతారాంను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, గిరిజన రాష్ట్ర నాయకులు రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, శ్రీశైలం గౌడ్, డాకం మనీష్, ముబారక్ అలీ ఖాన్, బాలు నాయక్, రోమియో రమేష్, నాని, లింగాడిగూడ ఉప సర్పంచ్ అశోక్, అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మంగళవారం షాద్ నగర్ చౌరస్తాలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం రాళ్లతో బట్టలు ఊడదీసి కొట్టి చంపాలని ప్రజలను ఇతరులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం శాంతి భద్రతలకు వివాదం కల్పించేలా ఉన్న అతని చర్యలపై పోలీసులు కేసులో నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. శాంతియుత వాతావరణం లో ఉన్న ఈ ప్రాంతాన్ని తన మాటలు ప్రసంగాలతో రెచ్చగొడుతూ సాక్షాత్తు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నే చంపాలని టార్గెట్ గా పెట్టుకుని రెచ్చగొట్టిన తీరు అప్రజా స్వామీ కమని ఇలాంటి చర్యలు రాజకీయాల్లో సరికాని వారు పేర్కొన్నారు. వివాదాస్పద వ్యాఖ్యలతో అందరినీ రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ విషయంలో వ్యవహరించిన తీరు ఆక్షేపనియమని దీని ద్వారా కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైందని కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయని శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యాఖ్యలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరారు. ఈ విషయమై స్థానిక సీఐ సీతారాంను వివరణ అడుగగా ఫిర్యాదు అందిందని ఆయన స్పష్టం చేశారు..

## తలకొండపల్లిలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ



**ఖమ్మం, నేటి శుభోదయ :**

ఆధునిక భారతదేశంలో అణగారిన వర్గాల గొంతుక మందకృష్ణ మాదిగ అని, తను మాదిగల పేరుతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నిర్మించిన ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ నిలబడి అన్ని వర్గాల సంక్షేమం కోసం పాలకులతో పోరాడి అనేక సంక్షేమ ఫలాలు సమాజానికి అందించిన మనకాలపు ఉద్యమ వీరుదని రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ అన్నారు.ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని అలాగే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం శ్రీను మాదిగ, జిల్లా అధికార ప్రతినిధిపోతుగంటి శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి ఘనంగా నిర్వహించడం జరిగింది. మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి , రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి , కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమాన్ని ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిపి, రాజ్యంపై రాజీలేని పోరాటాన్ని నడిపి, విజయం తెలవని జాతులకు ఘన విజయాన్ని అందించిన ఉద్యమం, అణగారిన వర్గాల గొంతుకగా గెలిచి నిలిచిన ఎమ్మార్పీఎస్ అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేసి విజయం సాధించడం జరిగిందని, అవగాహన, హక్కుల చైతన్యము లేని ఆత్మనున్యతతో బాధపడే జాతుల్ని ఒక్కటి చేసి లక్షలాది మందిని కదిలించి పోరాటాల ద్వారానే పాలకుల మెడలు వంచి వర్గీకరణ ఫలాలు జాతికి అందించిందని అన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ప్రారంభించినా అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిందని అన్నారు.పాలకుల విస్మరించిన సమస్యలను, ప్రతిపక్షాలు, పార్టీలు పట్టించుకోని అంశాలను మన జెండాగా చేసుకుని ప్రజల కోసం పోరాటం చేసి అనేక సంక్షేమ పథకాలను సమాజానికి అందించిందని గుర్తు చేశారు. గుండె జబ్బుల చిన్నారుల ఉచిత ఆపరేషన్ల కోసం ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు, వృద్దులు వితంతువుల పెన్షన్ల కోసం, రేషన్ కోట బియ్యం పెంపు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం,తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం,మహిళలపై అత్యాచారాలను అరికట్టడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని పాలకుల మీద పోరాడి ఫలితాలను సాధించిందని అన్నారు ఈ ఫలితాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు.జాతిని నడిపించాం, గెలిపించాం ఇగ ఎస్సి వర్గీకరణ ఫలాలు అందుపుచ్చుకునే విధంగా విద్యార్థులు విద్యను విజ్ఞానాన్ని పోటీ పరీక్షలకు అనుగుణమైన సామర్థ్యతను,సృజనాత్మకతను పెంచుకొని ముందుకు సాగాలని మన వాడల్లో చదువు విలువను పెంచి, రేపటి తరం బిడ్డల భవిష్యత్తు కోసం చెడిపోతున్న జాతిని బాగా చదివించాల్సిన బాధ్యత తీసుకోవాలని, అన్ని రంగాల్లో మన వర్గాలు అభివృద్ధి చెందేలా ఐక్యతతో మందకృష్ణ మాదిగ సారథ్యంలో ముందుకు నడువాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కిరణ్ పులే గ్రామ అధ్యక్షులు పెరుమండ్ల కుమార్ మాదిగ, తలకొందపల్లి గ్రామ ఉప్ప సర్పంచ్ నుకం కోటిశ్వర్, మాజీ సర్పంచ్ ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పేరుమండ్ల జోతయ్య,పత్రిక విలేకరులు విష్ణువర్దన్ యాదవ్ పోతుగంటి గణేష్ విజయ్ రాఘవేందర్ మాజీ ఉప్పసర్పంచ్ పద్మ అనిల్, బీజేపీ నాయకులు శేఖర్ రెడ్డి, పోతుగంటి మల్లేష్, పెరుమండ్ల నారాయణ వి ఎచ్ పి ఎస్ మండల అధ్యక్షు లు పరుమండ్ల నర్సిహ్మా ,శ్రీను.నర్సింహ్మా మాజీ అధ్యక్షులు పోతుగంటి కుమార్ ,దర్వుల రాజు,పాడు , గోపాల్, మీసాల మహేష్ రాములు బాలస్వామి,సంతోష్, పోతుగంటి సరేష్ , పెరుమండ్ల శ్రీశైలం, గిరి,మహేష్ ఉపేందర్, సింహాద్రి శ్రీను విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం

**నిజామాబాద్ , నేటి శుభోదయ :**

చిన్నంబావి మండల కేంద్రంలో చిన్నంబావి మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాను దేవుని రమేష్ మాదిగ ఆవిష్కరించి, మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ 1994 జులై 7న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ నేటికి 32 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రారంభమైన ఉద్యమం సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. చిన్నారుల గుండె జబ్బుల చికిత్స, వికలాంగులు, వృద్ధుల సంక్షేమం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం కూడా ఎమ్మార్పీఎస్ ఉద్యమం అనేక సందర్భాల్లో పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్తున్న నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఆయన సామాజిక సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించిందని గుర్తు చేశారు. ప్రతి మాదిగ బిడ్డ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక చైతన్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దమారూర్ గ్రామానికి చెందిన కే. విజయ్‌కుమార్ సహకారంతో వృద్ధులకు అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నమారు సర్పంచ్ శంకర్ మాదిగ, కొప్పునూరు సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న మాదిగ, మాజీ ఉపసర్పంచ్ కురుమయ్య మాదిగ, చారకొండ బాబు మాదిగ, బాల వెంకట్ మాదిగ, సుధాకర్ మాదిగ, తగరం గోపాల్ మాదిగ, బీసన్న మాదిగ, తగరం వకీల్ బాలకృష్ణ మాదిగ, సహదేవుడు మాదిగ, ఎస్. శ్రీనివాసులు మాదిగ, చిన్న మద్దిలేటి మాదిగ, చంద్రయ్య మాదిగ, శివకృష్ణ మాదిగతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.








## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ విజయవంతానికి

# అందరూ సహకరించాలి

### - శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపు





**వికారాబాద్, నేటి శుభోదయ :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయడంలో బూతు స్థాయి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం వికారాబాద్ పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై మున్సిపాలిటీ బూతు స్థాయి ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ, ఓటు హక్కుకు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, బూతు స్థాయి ప్రతినిధులు, యువత, అధికారులు సమిష్టిగా పని చేయాలని సూచించారు.గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు నమోదు ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని, బూతు స్థాయి ప్రతినిధులు, బూతు స్థాయి అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఉపాధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి, శిక్షణ సమన్వయకర్త చైతన్య కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, బూతు స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం

### —వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్.



**వరంగల్ , నేటి శుభోదయ :**
పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను మంగళవారం పోలీస్ కమిషనర్ మామూనూర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో ప్రారంభించారు.భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఖమ్మం పోలీస్ కమీషనరేట్, మహబూబాబాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది డ్యూటీ మీట్ లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ & వీడియో గ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు.ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన వారిని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్‌లు అధికారులకు తమ నైపుణ్యాలను మెరుగుపర్చే అవకాశం కల్పిస్తాయి. నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీ లు బాలస్వామి, శ్రీనివాస్ తో పాటు జోనల్‌కు చెందిన ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తీవ్ర పని ఒత్తిడితో సింగిల్ విండో'

# సీఈఓ గుండెపోటుతో ఆకస్మిక మృతి

**వైరా, నేటి శుభోదయ :**
గ్రామీణ రైతులకు, వ్యవసాయ రంగానికి అహర్నిశలు సేవలందించే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ, కార్యదర్శి) తీవ్ర గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అటు ప్రభుత్వ అధికారుల నిర్దేశిత టార్గెట్లు, ఇటు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, లోన్ రికవరీల ఒత్తిడి కారణంగా ఆయన తీవ్ర మానసిక ఆందోళనకు గురైనట్లు తెలుస్తోంది. విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిన తర్వాత ఒక్కసారిగా గుండెనొప్పి రావడంతో భార్య అర్చన, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపే ఆయన తుదిశ్వాస విడిచారు.

**ఊపిరి సల్పని విధులు.. ప్రాణాలు తీస్తున్న ఒత్తిళ్లు**

సహకార సంఘాల సిబ్బంది పరిస్థితి ప్రస్తుతం 'కత్తి మీద సాము'లా మారింది. నాలుగు విభిన్న ప్రభుత్వ శాఖల (సహకార, వ్యవసాయ, పౌరసరఫరాల, బ్యాంకు అధికారులు) సమన్వయంతో పాటు, స్థానిక రాజకీయ ఒత్తిళ్ల నడుమ వీరు నలిగిపోతున్నారు. క్యాలెండర్ నిండా సీజన్ల వారీగా టార్గెట్లు ఉండటం, ఏ ఒక్క రోజు కూడా వీకెండ్ సెలవు లేకుండా విధులు నిర్వహించాల్సి రావడం వల్ల సిబ్బంది శారీరకంగా, మానసికంగా తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ క్రమంలోనే విధి నిర్వహణలో నిరంతరం సతమతమవుతూ, సకాలంలో విశ్రాంతి లేకపోవడంతో గుండెపోటుతో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందని సహోద్యోగులు కన్నీటి పర్యంతమయ్యారు.

**ప్యాక్స్ సిబ్బంది దిగ్భ్రాంతి.. ప్రభుత్వం ఆదుకోవాలని వినతి**

సీఈఓ అకాల మృతి పట్ల తోటి సహకార సంఘాల కార్యదర్శులు, సిబ్బంది మరియు స్థానిక రైతాంగం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, నిబంధనల ప్రకారం విధులను సక్రమంగా నిర్వహించే ఒక సమర్థుడైన అధికారిని కోల్పోవడం సహకార రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ప్రభుత్వం మరియు సహకార శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉన్న అదనపు పని భారాన్ని మరియు



మానసిక ఒత్తిడిని తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, మరణించిన సీఈఓ కుటుంబానికి తక్షణమే ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించి, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మృతుడి భౌతిక కాయానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సహకార సంఘాల నాయకులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో శీతల పండగ



**ఏన్కూర్, నేటి శుభోదయ :** బంజారా గిరిజనులు ఆషాడ మాసం పునర్వసు కార్త సందర్భంగా "శీతల భవాని" పండుగను ఏన్కూర్ మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడి పశువులు వృద్ధి చెందాలని, పంటలు బాగా పండాలని, వ్యాధుల బారిన పడకుండా ఉండాలని కోరుకుంటూ ఈ పండగను జరుపుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలను సమర్పించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువకులు, డప్పు చప్పులకు నృత్యం చేస్తూ భక్తి శ్రద్ధలతో ఈ పండగను వైభవంగా నిర్వహించారు

# డీఎంహెచ్ఓ ని కలిసిన డోంకేశ్వర్ మండల సర్పంచ్ లు



**నిజామాబాద్, నేటి శుభోదయ :** మంగళవారం నిజామాబాద్ కలెక్టరేట్లో డీఎంహెచ్ఓ రాజశ్రీ ని డోంకేశ్వర్ మండల సర్పంచులు కలిసి డోంకేశ్వర్ లో గల ప్రభుత్వ ఆసుపత్రిలో మండల ప్రజలకు 24 గంటల సేవలు అందించాలని సర్పంచులు కోరడమైనది.ఈ కార్యక్రమంలో డోంకేశ్వర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బట్టు సంజీవరాజ్,సర్పంచులు సురకంటి రాజారెడ్డి,అల్లారి గంగాధర్,నాయకులు దశరథ్,భూమన్న,మహేష్ లు ఉన్నారు.

# పోలీస్ ప్రజావాణిలో 32 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ , నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ డీజీపీ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బండెన్‌కిచర్ల గ్రామంలో సురక్షా మిత్ర కార్యక్రమంతో పాటు సైబర్ భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు సురక్షా మిత్ర కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచడం, పోలీసులకు సమాచార సహకారం అందించడం, గ్రామ స్థాయిలో నేరాల నివారణలో సురక్షా మిత్రల పాత్ర కీలకమని తెలిపారు.అలాగే ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు, ఓటీపీ మోసాలు, కేవైసీ అప్‌డేట్ పేరుతో మోసాలు, ఫేక్ లింకులు, క్యూ ఆర్ కోడ్ స్కామ్‌లు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మోసాలు, పెట్టుబడులు–ట్రేడింగ్ మోసాలు, సోషల్ మీడియా ఖాతాల హ్యాకింగ్, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్, లోన్ యాప్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎవరితోనూ ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ, యూపీఐ పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్, లింకులు, యాప్‌లను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.గ్రామ స్థాయిలో పోలీస్–ప్రజల సమన్వయాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా సురక్షా మిత్ర వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేశారు. ఈ గ్రూపుల ద్వారా సైబర్ భద్రత, నేరాల నివారణ, ప్రజా భద్రతకు సంబంధించిన అత్యవసర సమాచారాన్ని వేగంగా ప్రజలకు చేరవేయనున్నట్లు తెలిపారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే గోల్డెన్ అవర్‌లో స్పందించడం అత్యంత కీలకమని, ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని లేదా www.cybercrime.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. అలాగే సమీప పోలీస్ స్టేషన్‌ను వెంటనే సంప్రదించాలని కోరారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సురక్షితమైన డిజిటల్ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, సురక్షా మిత్ర కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పోలీసులకు సహకరించాలని కుల్కచర్ల పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## వెల్జాల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి



**నిజామాబాద్ , నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల రవాణా ఇబ్బందులను తొలగించేందుకు తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులకు,అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు.పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం కొత్త బస్సు సర్వీసును ప్రారంభించాల్సిందిగా స్థానిక కల్వకుర్తి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) కసిరెడ్డి నారాయణ రెడ్డిని నాయకులు కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే..రవాణా సౌకర్యం కల్పించాలంటూ కల్వకుర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ (డిఎం) శాలినికి సిఫార్సు లేఖను ఇచ్చారు.ఈ నేపథ్యంలో నాయకులు కల్వకుర్తి డిఎం శాలినిని మర్యాదపూర్వకంగా కలిసి, ఎమ్మెల్యే అందజేసిన సిఫార్సు లేఖను వినతిపత్రంతో పాటు సమర్పించారు.విద్యార్థుల ఇబ్బందులను వివరించి, వీలైనంత త్వరగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎం.అంబాజీ,మాజీ ఉప సర్పంచ్ అజీజ్, ముఖ్య నాయకులు సి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన గంటలోపే బిడ్డకు

## ముర్రుపాలు తప్పనిసరిగా అందించాలి



**ఖమ్మం, నేటి శుభోదయ :**
మంగళవారం ఖమ్మం నగరంలోని బాలాజీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా దినోత్సవ సమావేశానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ నెల అంశమైన "పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు అందించడం, అలాగే ఆరు నెలల వయస్సు పూర్తయ్యే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం" గురించి ఆశా కార్యకర్తలకు వివరించారు.నవజాత శిశువుకు తల్లి ముర్రుపాలు మొదటి టీకా వంటివని, అవి శిశువుకు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యవంతంగా ఎదుగుతాడని, వివిధ వ్యాధుల బారిన పడకుండా రక్షణ కలుగుతుందని చెప్పారు. ప్రతి ఆశా కార్యకర్త తమ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ విషయంపై విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రతి శిశువుకు ఈ సేవలు అందేలా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి చిన్నారికి నులిపురుగుల నివారణ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహిస్తూ దోమల నివారణ చర్యలను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు.అదేవిధంగా ప్రతి గర్భిణీని గర్భధారణ మొదటి మూడు నెలలలోపే వంద శాతం నమోదు చేయాలని, గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య సేవలను సకాలంలో అందించాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో అసంక్రమిత వ్యాధుల గుర్తింపునకు చేపడుతున్న ఎన్‌సీడీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ, అర్హులైన ప్రతి వ్యక్తికి పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సునంద , సెకండ్ ఏ ఎన్ ఎం శ్రావణి, ఆశలు పాల్గొన్నారు.

# పంచాయితీలకు నిధులు , విధులు అధికారాలు తక్షణమే బదిలీ చేయాలి

**- పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ రాజేంద్ర ప్రసాద్**




**ఖమ్మం, నేటి శుభోదయ :**
పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ కమిటీ సమావేశాలు జాతీయ అధ్యక్షులు శ్రీ వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన కె.ఎల్.సి క్లబ్ నందు ప్రారంభమైనాయి . ఈ సమావేశానికి జాతీయ కమిటీ నాయకులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర కమిటీల నాయకులు పెద్ద ఎత్తున హాజరైనారు . ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు శ్రీ వై.వి .బి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 2 లక్షల 60 వేల గ్రామ పంచాయతీలకు , మండల పరిషత్ లకు , జిల్లా పరిషత్ లకు , మున్సిపాలిటీలకు , కార్పొరేషన్లకు , చట్టబద్ధంగా , న్యాయబద్ధంగా , రాజ్యాంగబద్ధంగా ఇవ్వవలసిన నిధులు , విధులు అధికారాలని మరియు సిబ్బందిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు . అధికార వికేంద్రీకరణ , స్థానిక స్వపరిపాలన , స్వయంపోషకత్వాలను స్థానిక సంస్థలకు బదిలీ చేయకపోవడం వలన పంచాయతీ రాజ్ సంస్థలు నిర్వీర్యమైపోతున్నాయని , తద్వారా గ్రామాలు శిదిలమైనాయి , గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలసలు పోతున్నారని , దీనికి కారణం గ్రామాలలో , గ్రామీణ ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక సౌకర్యాలు , త్రాగునీరు , రోడ్లు , డ్రైనేజ్ , లైటింగ్ , ఉపాధి , మొదలగునవి కొరవడడమేనని అన్నారు . ఇందు వల్లనే గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస పోతున్నారు . తద్వారా పట్టణాల్లో ఒత్తిడి పెరిగి , అక్కడ ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కొరవడుతున్నాయి . తత్ఫలితంగా గ్రామాలలోనూ , పట్టణాలలోనూ ఉన్న పేద ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని రాజేంద్ర ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు . స్థానిక సంస్థలను – స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించాలని , అందుకు అవసరమైతే 73 , 74 వ రాజ్యాంగ సవరణ చట్టాలను మళ్ళీ సవరణ చేయాలని కోరారు . సర్పంచులకు , ఎంపీటీసీలకు , ఎంపీపీలకు , జడ్పీటీసీలకు , జిల్లా పరిషత్ చైర్మన్లకు , కౌన్సిలర్లకు , కార్పొరేటర్లకు , చైర్మెన్లకు , మేయర్లకు కూడా గౌరవ వేతనాలు గణనీయంగా , పెంపుదల చేయాలని , ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు . తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి (రంగారెడ్డి జిల్లా) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు క్రమంగా అంతరించి పోతున్నాయని , గ్రేటర్ హైదరాబాద్ మహానగరం మరియు రీజనల్ రింగ్ రోడ్ తో (ఆర్ఆర్ఆర్) ఉత్తర తెలంగాణ వినహా మిగతా జిల్లాలు , ప్రాంతాలన్నీ గ్రామాలు కనుమరుగై , మినీ పట్టణాలు అవిర్భవిస్తున్నాయని . కానీ ప్రజల జీవన స్థితిగతులలో మార్పులు రావట్లేదని తెలంగాణ ప్రజలు పేదరికంలో అల్లాడిపోతున్నారని చింపుల సత్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు . పంచాయతీ రాజ్ చాంబర్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ పుసులూరి నరేంద్ర ( ఖమ్మం జిల్లా) మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు మౌలిక సౌకర్యాలు లేకపోవడమే కాక , ఉపాధి కూడా దొరకడం లేదని , అలాగే రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని , కనుక తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రజలకు మౌలిక సౌకర్యాలు , ఉపాధి, గిట్టుబాటు ధరలు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికతో , ప్రత్యేక బడ్జెట్ తో ముందుకు రావాలని పుసులూరి నరేంద్ర పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల పంచాయితీ రాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శులు బద్దేపల్లి సిద్దార్థ (మహబూబ్ నగర్) , బిర్రు ప్రతాప్ రెడ్డి (కర్నూలు జిల్లా) , తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు శశికళ యాదవ్ రెడ్డి (మెదక్ జిల్లా) , పురుషోత్తం రెడ్డి (మహబూబ్‌నగర్ జిల్లా) , పుస్కూరి అశోక్ రావు (కరీంనగర్ జిల్లా) , శ్రీశైలం యాదవ్ (యాదాద్రి భువనగిరి జిల్లా) , లోడిగ వెంకన్న యాదవ్ (ఖమ్మం జిల్లా) , జెడ్పిటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ (ఖమ్మం జిల్లా) , కార్యదర్శులు వడె నారాయణరావు (ఖమ్మం జిల్లా) , సామినేని హరిప్రసాద్ (ఖమ్మం జిల్లా) , వెంకట్ (శంషాబాద్ ) , శంకర్ యాదవ్ (మెదక్ జిల్లా) , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్షి (విశాఖ జిల్లా ) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనెపు రామకృష్ణ నాయుడు (శ్రీకాకుళం జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. వినోద్ రాజు (అనకాపల్లి జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వానపల్లి ముత్యాలరావు (విశాఖ జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి (కడప జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య (చిత్తూరు జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని వసుధ (గుంటూరు జిల్లా) , ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లు కొండయ్య (కడప జిల్లా) , ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ (ఒంగోలు) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ గౌరవ సలహాదారులు ముల్లంగి రామకృష్ణ రెడ్డి (కృష్ణా జిల్లా) , వీరభద్ర ఆచారి (ఒంగోలు) , పిల్లి సత్తి రాజు (పశ్చిమ గోదావరి జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి (అనంతపురం జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శులు గోపిరెడ్డి వెంకటేష్ (నెల్లూరు జిల్లా) , యలవర్తి లక్షి (బాపట్ల జిల్లా) , ఇస్మాయిల్ (అనంతపురం జిల్లా) , ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శులు భూమా గోపాల్ రెడ్డి (నంద్యాల జిల్లా) , రామచంద్రుడు (నంద్యాల జిల్లా) , నాగేంద్ర రెడ్డి (నెల్లూరు జిల్లా) , చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనుంజయ యాదవ్ , అల్లూరి సీతారామరాజు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు బొర్రా నాగరాజు , అనకాపల్లి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల ముత్యాలు , అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంగమ నాయుడు , పశ్చిమ గోదావరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ రావు , కోనసీమ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు , కృష్ణ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోలి వసంత కుమార్ , శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు భానోజి నాయుడు , సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు బుచ్చిరాజు (కోనసీమ జిల్లా) , ప్రసాద్ (తూర్పు గోదావరి జిల్లా) , రౌతు శ్రీనివాస్ (శ్రీకాకుళం జిల్లా) , నందమూరి రాజా (తూర్పు గోదావరి జిల్లా ) , ముదునూరి శ్రీనివాస రాజు (కోనసీమ జిల్లా) , వెంకటేశ్వర రావు (అనకాపల్లి జిల్లా) , మన్నెం కిషోర్ (గుంటూరు జిల్లా) , మహంకాళి రంగ ప్రసాద్ (పశ్చిమ గోదావరి జిల్లా)తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు .

# డాక్టరేట్ గ్రహీత సదానందం గౌడుని సన్మానించిన ఏమ్మెల్సీ డా.అద్దంకి దయాకర్



**కల్వకుర్తి , నేటి శుభోదయ :**
సామాజిక విద్యావేత్త అయిల్ సదానందం గౌడ్ కు యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీచే చెన్నై లోని భారతీయ విద్యా భవన్ లో గౌరవ డాక్టరేట్ పురస్కారం పొందిన సందర్భంగా తెలంగాణ ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ సామాజిక విద్యావేత్త ,నీతి నిజాయితీ, అంకితభావంతో సదానందం గౌడు చేసిన కృషికి డాక్టరేట్ పురస్కారంతో గౌరవించడం మన తెలంగాణ ప్రాంతానికి గర్వకారణం అని పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి తాలూకా,తలకొండపల్లి మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో సదానందం గౌడు జన్మించారు.చిన్నతనం నుండే ప్రభుత్వ హస్టల్లో మంచిగా చదువుకోని ప్రసిద్ధ ఉస్మానియా యూనివర్సిటీలో MA,MPhil,B.Ed,SET ఫస్టు క్లాసులో పట్టా పొందారు.విద్యా రంగంలో గత 26 ఏండ్లుగా లెక్చరర్ గా వారు చేసిన సేవలు ,పర్యావరణ పరిరక్షణకై చేసిన కృషి, సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు అందజేశారని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలోకి ఎదగాలని అద్దంకి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్,TLF రాష్ట్ర ప్రెసిడెంట్ రామకృష్ణయ్య, జంగయ్య, గోపాల్, ఫిజిక్స్ అరుణ్ కుమార్ ,కరుణాకర్,శేఖర్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

## - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం, నేటి శుభోదయ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లతో కలిసి సమావేశంలో మాట్లాడుతూ ప్రజా పాలన గావిస్తూ రైతు క్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వ రథ సారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజా పాలన గావిస్తున్న ప్రభుత్వాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు సోదరులు,కాంగ్రెస్ నాయకులు ,కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు అహర్నిశలు శ్రమిస్తున్నారని రైతు మేళా, రైతు ఆశీర్వాద సభ. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా నిధులు 9000 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో అతి తక్కువ కాలంలో జమ చేసి రికార్డు సృష్టించారని, అదే విధంగా రైతుల కొరకు 150 పైగా



స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారని వ్యవసాయ, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, పాల ఉత్పత్తి, సేంద్రియ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ శాస్త్రవేత్తలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తున్నారని ,రాష్ట్రం ప్రజా పాలన గావిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయటానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, జిల్లా లోని నలుమూలల గ్రామ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కొనసాగుతున్న తీరును పరిశీలించిన బిఎల్ఓ సూపర్వైజర్

**తిరుమలాయపాలెం, నేటి శుభోదయ :** జల్లేపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రీవిజన్) ప్రక్రియను సంబంధిత బి ఎల్ ఓ పర్యవేక్షణ అధికారిణి మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే దరఖాస్తుల స్వీకరణ పద్ధతిని మరియు స్వీకరిస్తున్న పత్రాల పరిశీలన వాటి వివరాల నమోదు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బిఎల్ఓ లు చేపడుతున్న విధులను పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాలను విధిగా పాటించాలని ప్రతిఓటర్ వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని దాంతో పాటు డేటా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై గ్రామ ప్రజలకు పత్రాలు నింపే విధానాలను అవగాహన కల్పిస్తూ అవసరమైన పత్రాలను సమర్పించాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పర్యవేక్షణ అధికారిణి వహీదా,బిఎల్ఓ మలుసూరమ్మ, బిఎల్ఎ గాదరి బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలుతురక వేణు, దడిదల హరీష్, జోగి నాగేందర్, దడిదల వెంకటేశ్వర్లు, దడిదల రమేష్, సంకరబోయిన వెంకటయ్య, చింతల మధు, పులుగుజ్జ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా బోనకల్ మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ నూతన గృహప్రవేశం

**బోనకల్, నేటి శుభోదయ :** బోనకల్ మండల వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యుడు గుగులోతు రమేష్ నూతన గృహప్రవేశ వేడుక మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై నూతన గృహాన్ని సందర్శించి రమేష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులతో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యువ నాయకులు, గ్రామ పెద్దలు, స్నేహితులు, బంధువులు పాల్గొని నూతన గృహప్రవేశం సందర్భంగా రమేష్ దంపతులకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.వేడుక అనంతరం అతిథులకు సాంప్రదాయ విందు ఏర్పాటు చేయగా, హాజరైన వారంతా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన గృహంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గృహప్రవేశ వేడుకకు బోనకల్ మార్కెట్ జడ్పిటిసి బానోతు కొండ, బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, మరియు రాజకీయ పార్టీ నాయకులు పెద్దలు అతిథులు పెద్ద ఎత్తున ప్రజలు హాజరుకావడంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమం ఆత్మీయత, ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.





# నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు! ఎమ్మెల్యేకు సన్మానం



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అమనగల్లు, మాడ్గుల్, కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి,శంకర్, కిషన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివలింగంలను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయా నాలుగు మండలాల మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను కూడా శాలువాలతో సత్కరించి, పార్టీ బలోపేతానికి వారు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు.అదేవిధంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యవర్గ సభ్యులైన శ్రీనివాస్ రెడ్డి,మామయ్య రఘురాములు, చేగురి వెంకటేష్ తదితర నాయకులను కూడా ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకులాల జోలికి వస్తే ఊరుకోం



**గజ్వేల్, నేటి శుభోదయ :** కెసిఆర్ తీసుకు వచ్చిన విద్య వ్యవస్థ విధానాన్ని రద్దు చేయడానికి రేవంత్ సర్కార్ చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా కండిస్తున్నామని గజ్వేల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పంగ మోహన్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కెసిఆర్ ప్రతిష్ఠాత్మకంగా వెలుగులోకి తీసుకువచ్చిన గురుకులాల రద్దుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలని ఎండగట్టడానికి అన్నీ విద్యార్థి సంఘాలు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రపంచ విద్యావేత్త అంబేద్కర్ గారు చూపిన బాటలో ఎస్సి, ఎస్టీ, బీసీ, తదితర అట్టడుగు వర్గాల పేదలకు విద్యను అందించడమే లక్ష్యంగా కెసిఆర్ నేతృత్వంలో, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 1,023 గురుకులాలను ఏర్పాటు చేసింది, 5వ తరగతి నుంచి ప్రారంభించి అంచెలంచెలుగా ఇంటర్మీడియట్ వరకు విస్తరస్తూ వచ్చిందని, రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను నెలకొల్పింది వీటి ధ్వార దాదాపు ఏటా 6.50 లక్షల మందికి పైగా విద్యార్థులు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించి దేశానికే ఆదర్శనంగా నిలిచిన తెలంగాణను ఈ రోజు ఇదే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహారిస్తున్న ఈ రేవంత్ కి కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించడానికి చేతకాని రేవంత్ అదే విద్యాశాఖలో అవగాహన లేని కుట్రపూరిత పన్నాగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ పై ఈర్షను విద్యార్థులపై పగ రూపంలో చేస్తున్న కుట్రలను ఎండగట్టేందుకు విద్యార్థి సంఘాలు అన్నీ కార్యాలయాలను ముట్టడించే ధోరణికి రాకముందే, మీ అవిటి బుద్ధిని వెనుకకు తీసుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. లేని ఎడలా మరో సారి విద్యార్థి ఉద్యమాల మంటలు చూస్తారని, విద్యార్థుల భవిష్యత్ మీద రాజకీయం చేసే మీ వంకర బుద్ధికి త్వరలోనే స్వస్తి పలికే రోజు వస్తుందని ముందుగానే హెచ్చరిస్తున్నామన్నారు

# టిఆర్ఎస్ ఇతర ప్రజాసంఘాల నుండి సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి సమక్షంలో 50 మంది సిపిఐ లో చేరిక



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ వ్యాపితంగా నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను గుర్తించి రంగారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యమాలను చూసి ఆకర్షించబడిన టిఆర్ఎస్ ఇతర ప్రజా సంఘాల నుండి మంగళవారం 50 మంది సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి సమక్షంలో ఎర్ర కండువాలు కప్పుకొని సిపిఐలో చేరారని శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తెలిపారు.శంషాబాద్ మండల ప్రాంతం ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన దండి రవికుమార్,గోపాల్ తోపాటు 50 మంది పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిరంతరం పేద ప్రజల సమస్యల మీద ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుంది.పేద ప్రజలు బ్రతకడానికి నివసించడానికి ఇండ్లు లేని వారికి 60 గజాల ఇండ్ల స్థలాలు ఇవ్వాలని.ఇండ్ల స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల పేరుమీద ప్రభుత్వం గుర్తించి ఐదు లక్షల రూపాయలు వారికి ఇండ్లు నిర్మించుకోవడానికి ఇవ్వాలని.అనేక సమస్యల మీద పోరాడుతున్న పేద ప్రజలకు దిక్కు ఎర్రజెండా అన్నారు.శంషాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను గుర్తించి రాబోయే కాలంలో ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం భూపోరాటాలు నిర్వహిస్తామని నర్రగిరి తెలిపారు.పార్టీలో చేరిన వారు శివ యాదవ్,నరేష్ యాదవ్, బాలస్వామి, వెంకటయ్య, మహేష్, జంగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పదంగా అధికారిణి తీరు - ఫ్రెండ్లీ పోలీసింగ్ కు తూట్లు

**ఖమ్మం, నేటి శుభోదయ :** దశాబ్దాలుగా నగరంలోనే పాతుకు పోయిన వైనం ఇప్పుడు ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. సంక్షేమ సంఘ సభ్యురాలి పేరుతో పెత్తనం ఇప్పుడు వివాదాస్పదంగా మారుతోంది అధికారిణి తీరు. తెలంగాణ పోలీస్ శాఖకు దేశంలోనే మంచి పేరు ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్ల నుండి ప్రజలతో పోలీసు వ్యవస్థ స్నేహపూర్వక వైఖరి అవలంబిస్తూనే ఉంది. ఇటీవల కాలంలో కొన్ని రక్షకభట్ట నిలయాలలో పరిస్థితులు భిన్నంగా మారాయి. బాధితులకు భరోసా కల్పించవలసిన రక్షకభట నిలయాలలో కొంతమంది సిబ్బంది పనితీరు నిత్యం వివాదాస్పదంగా మారుతుంది. తాజాగా ఖమ్మం నగరంలోని అర్బన్ ప్రాంతానికి చెందిన ఓ రక్షకబట నిలయంలో పనిచేసే అధికారిణి విపరీత ప్రవర్తన ఫిర్యాదు దారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందనే ఆరోపణలు సర్వత వినబడుతున్నాయి. పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ కౌంటర్ పక్కన కూర్చొని ప్రతి ఫిర్యాదుదారుడిని లెక్కలేని విధంగా మాట్లాడడం కనీస గౌరవం కూడా లేకుండా వ్యవహరించడం పరిపాటిగా మారిందనే విమర్శలు వినబడుతున్నాయి. తాజాగా జరిగిన ఓ ఘటంతో ఫిర్యాదారుడు తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలుస్తుంది. ఫిర్యాదు చేయటానికి వచ్చిన అతనితో దురుసుగా ప్రవర్తించడంతో మనస్థాపానికి గురయ్యాడు. దీంతో తోటి పోలీసు సిబ్బంది ఫిర్యాదుదారుడిని సముదాయించి ఫిర్యాదును తీసుకోవడం జరిగింది. దశాబ్దాలుగా నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తుండటంతో ఆ అధికారిణి విపరీత పోకడలకు అంతేలేకుండా పోయిందనే విమర్శలు వినపడుతున్నాయి. సంక్షేమ సంఘం సభ్యురాలుగా పనిచేస్తుండటంతో జిల్లా దాటి బయటికి పోకుండా నగరంలోనే పాతుకుపోయిందని సొంత శాఖలోని వారే గుసగుసలాడుతున్నారు. గత కొంతకాలంగా సదరు అధికారిణి వింత పోకడల పట్ల శాఖలోని తోటి ఉద్యోగులు కూడా ఆక్షేపిస్తున్నారు. సదరు అధికారిణి మానసిక స్థితిపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు సదరు అధికారిణి వ్యవహార శైలిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ కార్యాలయం సార్ హెల్ప్‌లైన్ ప్రారంభం:తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక దర్యాప్తు రివిజన్ (సార్)కార్యక్రమంలో భాగంగా,రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సహాయం,మార్గదర్శకత్వం,సమాచారాన్ని అందించేందుకు ప్రత్యేకంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ కార్యాలయంలో సార్ హెల్ప్‌లైన్ ప్రారంభించినట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కులతో ముడిపడి ఉందని పేర్కొన్నారు.ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం,ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాలు సరిచూసుకొని అవసరమైతే సవరణలు చేసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు.సార్ కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు ఎదురయ్యే సందేహాలు,దరఖాస్తుల ప్రక్రియ,అవసరమైన పత్రాలు మరియు ఇతర అంశాలపై సరైన సమాచారం అందించడానికి ఈ హెల్ప్‌లైన్ ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ హెల్ప్‌లైన్ ద్వారా క్రింది సేవలకు సంబంధించిన మార్గదర్శకత్వం అందించబడుతుంది.కొత్త ఓటరు నమోదు (ఫామ్-6)ఓటరు వివరాల సవరణ (ఫామ్-8),ఓటరు పేరు తొలగింపు(ఫామ్-7)ఓటరు జాబితాలో పేరు చేర్పు, మార్పులు,ఇతర సార్ సంబంధిత సేవలుఅవసరమైన పత్రాలు,దరఖాస్తు విధానం,ఇతర సందేహాలకు సహాయం★హెల్ప్‌లైన్ నంబర్:9988079999.రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,సార్ కార్యక్రమానికి సంబంధించిన సహాయం కోసం ఎలాంటి సందేహం ఉన్నా బీజేపీ తోకల శ్రీనివాస్ రెడ్డి కార్యాలయం హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సదా మీ సేవలో అని తోకల శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## రైతు ఆశీర్వాద సభ విజయవంతానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం, నేటి శుభోదయ :** రైతాంగానికి ప్రత్యక్షంగా ఆర్థిక భరోసా కల్పించే కార్యక్రమాల్లో రైతు భరోసా అత్యంత ప్రధానమైనదని, రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నిధుల పంపిణీ పూర్తి చేసిన అనంతరం రైతుల ఆశీర్వాదం కోరేందుకు ప్రభుత్వం ఈ బహిరంగ సభను నిర్వహిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.చింతకాని మండలం జగన్నాథపురం (మత్కెపల్లి క్రాస్ రోడ్) వద్ద ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా వేదిక, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, రహదారులు, భద్రత, ట్రాఫిక్, ప్రజల రాకపోకలు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగనుందని తెలిపారు. గతంలో జూన్ 30న నిర్వహించాల్సిన సభ భారీ వర్షాల కారణంగా వాయిదా పడిందని, అదే సభను ఇప్పుడు మరింత ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. జూన్ 30న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ నెల 9వ తేదీ నాటికి రూ.9 వేల కోట్లకు పైగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ పూర్తవుతాయని మంత్రి వెల్లడించారు. రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నిధుల పంపిణీ పూర్తి చేసిన అనంతరం రైతుల ఆశీర్వాదం కోరేందుకు ప్రభుత్వం ఈ బహిరంగ సభను నిర్వహిస్తోందని అన్నారు. మాట తప్పని ప్రజాపాలనకు రైతు ఆశీర్వాద సభ ఒక చారిత్రక ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, రైతులను ఇబ్బందులకు గురి కాకుండా ఆదుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు, ఆరుతడి, మెట్ట పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. దీర్ఘకాలికంగా అధిక ఆదాయం అందించే పామాయిల్ సాగు తెలంగాణ రైతులకు వరమని, దేశానికే పామాయిల్ సాగులో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్‌కు తరలిస్తున్నామని, దీని ద్వారా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు కూడా భరోసా ఏర్పడిందన్నారు. యాతాలకుంట నుంచి గోదావరి నీటిని విడుదల చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సాగర్ జలాలు ఆలస్యమైనా, రైతులకు ఇబ్బంది కలగకుండా గోదావరి నీటితో ఆరుతడి పంటలను కాపాడేందుకు నీటి పారుదల శాఖను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేశామని మంత్రి పేర్కొన్నారు.ఎరువుల సరఫరాలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, తెలంగాణ రూపొందించిన ఎరువుల యాప్‌ను కేంద్ర ప్రభుత్వం కూడా ఆదర్శంగా తీసుకుని దేశవ్యాప్తంగా అమలు చేసే దిశగా చర్యలు చేపట్టడం రాష్ట్రానికి గర్వకారణమని దీమా వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని రైతులకు స్థిరమైన ఆదాయం అందించే పంటగా పామాయిల్ సాగును మరింత విస్తరించాలని రైతులకు పిలుపునిచ్చారు.అనంతరం సభా ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ పలు సూచనలు చేశారు. సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చేతిలో పుస్తకం ఉండాలి ఫీజు బకాయిల నోటీసు కాదు



**నిజామాబాద్ , నేటి శుభోదయ :** ఇందూరు నగరంలోని రాష్ట్రపతి రోడ్ లో గల బాపూజీ వచనాలయంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలపై బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఇందూరు అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ,బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి హాజరైనారు.విద్యార్థులు,నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు ₹8,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో పాటు,మరో ₹2,500 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఫీజులు చెల్లించలేక చదువులు మధ్యలోనే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ఆలస్యం చేయడం వల్ల విద్యార్థులు,వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా,రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీలు అమలు కాలేదని,ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి,నిరుద్యోగ భృతి హామీని కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందిఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు,విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీజేవైఎం,బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి భారీ ఉద్యమాలు చేపడతామని,త్వరలోనే పోరాట కార్యాచరణను ప్రకటిస్తామని నాయకులు హెచ్చరించారు."విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలకు బలికాకూడదు... ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి.లేకపోతే ప్రతి విద్యార్థి పక్షాన బీజేవైఎం,బీజేపీ రోడ్లపైకి వచ్చి పోరాడతాయి" అని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం తెలంగాణ కో కోశాధికారి ఆమంద్ విజయ్ కృష్ణ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మి నారాయణ కార్పొరేటర్లు దాంపల్లి జ్యోతి,పంచారెడ్డి అనిత,బంటు రాము,బెల్లల్ శశాంక్,సత్యపాల్,వినోద్ రెడ్డి,ఇందూరు సుధా,బీజేపీ నాయకులు మాస్టర్ శంకర్,ఆనంద్ రెడ్డి,గిరిబాబు,బీజేవైఎం నాయకులు విపుల్ రావు,రాజ్ గణేష్,రాకేష్,నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు అన్ని విధాలుగా శ్రేయస్కరం - స్వీయ అనుభవాన్ని వెల్లడించిన ఆదర్శ రైతులు





**నిజామాబాద్, నేటి శుభోదయ :** అధిక దిగుబడి,మంచి మద్దతు ధరతో గణనీయమైన లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు జిల్లాలోని ఆదర్శ రైతులు చొరవ చూపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.మాక్లూర్ మండలం చిన్నాపూర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై మంగళవారం స్థానిక రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా,సంప్రదాయ వరి పంట స్థానంలో ఆయిల్ పామ్ సాగు చేపడితే కలిగే ప్రయోజనాల గురించి అధికారులు రైతులకు వివరించారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టి దిగుబడులు పొందుతున్న ఆదర్శ రైతులు జైడి మధుసూదన్,లక్ష్మణ్,గడ్డం గంగారెడ్డి,సుధాకర్ తదితరులు తమ స్వీయ అనుభవాలను తోటి రైతులకు తెలియజేశారు.ప్రభుత్వ సబ్సిడీతో తాము ఆయిల్ పామ్ పంట సాగు చేశామని,ప్రస్తుతం మంచి దిగుబడి చేతికి వచ్చిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.అంతర పంట సాగు ద్వారా అదనపు ఆదాయాన్ని సైతం ఆర్జించడం జరిగిందని వివరించారు.డ్రిప్ ఏర్పాటు కోసం 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వమే డ్రిప్ పరికరాలను సమకూర్చిందని అన్నారు.తాము సహచర ఆదర్శ రైతులు కలిసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట,సత్తుపల్లి ప్రాంతాలకు వెళ్లి ముందుగా ఆయిల్ పామ్ సాగును అధ్యయనం చేశామని,ఏ రకంగా చూసినా ఈ పంట అధిక లాభాలు అందిస్తుందని గమనించి తాము కూడా ఆయిల్ పామ్ సాగు చేశామన్నారు.వరి,పసుపు వంటి పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరం అని నిరూపితం అయ్యిందని రైతులు తమ స్వీయ అనుభవాన్ని తోటి రైతులతో పంచుకున్నారు.బైబ్యాక్ ఒప్పందాన్ని అనుసరిస్తూ,ప్రీ-యూనిక్ కంపెనీ వారు మద్దతు ధర చెల్లిస్తూ కలెక్షన్ సెంటర్ల ద్వారా ఆయిల్ పామ్ పంట దిగుబడిని సేకరిస్తున్నారని అన్నారు.పంట సాగులో తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని,పైపెచ్చు ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుకు శ్రమ,ఖర్చు కూడా ఎంతో తక్కువ అని తన వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....మిగితా రైతులు కూడా ఇదే స్ఫూర్తితో ఆయిల్ పామ్ సాగును చేపట్టి అధిక లాభాలు పొందాలని సూచించారు.ఈ పంట సాగుకు జిల్లాలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని,పంట సాగుకు అవసరమైన ఆయిల్ పామ్ మొక్కలు నర్సరీలో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఈ సీజన్ లో 1600 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా,రైతుల ప్రయోజనార్ధం కనీసం 2000 ఎకరాల విస్తీర్ణంలో ఈ పంట సాగును ప్రోత్సహించాలని నిర్ణయించామని అన్నారు.స్థానికంగా జిల్లాలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు కానుందని,ఇప్పటికే ఆయిల్ పామ్ దిగుబడుల సేకరణ కోసం కలెక్షన్ సెంటర్లను అందుబాటులో ఉంచామని గుర్తు చేశారు.వరి సాగు వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని,ప్రధానంగా కూలీల కొరతతో అవస్థలకు గురి కావాల్సి వచ్చిందని అన్నారు.అంతేకాకుండా ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని గుర్తు చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరమని ఈ పంట ప్రయోజనాల గురించి ప్రతి రైతు అవగాహన కల్పించుకుని నూతనత్వం కోసం,ప్రయోగాత్మక పద్ధతిలో అయినా సాగుకు ముందుకు రావాలని సూచించారు.వంట నూనె తయారీతో పాటు ఇతర అనేక ఉత్పత్తుల్లో వినియోగించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు.ఆయిల్ పామ్ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే,రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని,ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలతో కూడిన ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు.ఈ పంట సాగు చేస్తున్న రైతులకు ఎకరాకు సాలీనా 4200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఇన్ పుట్ సబ్సిడీని రైతు ఖాతాలో జమ చేస్తోందని తెలిపారు.డ్రిప్ ఇరిగేషన్ యూనిట్ ను 90 శాతం సబ్సిడీతో మంజూరు చేస్తోందని,ఆయిల్ పామ్ మొక్కలపై కూడా సబ్సిడీని అందిస్తోందని అన్నారు.ఆయిల్ పామ్ బోర్డు ఉన్నందున పంట అమ్మకం,మద్దతు ధర విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదన్నారు.మొక్కలు అందించిన కంపెనీలే,బోర్డు ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంటను కొనుగోలు చేస్తాయని తెలిపారు.ఎకరం విస్తీర్ణంలో సుమారు పది టన్నుల వరకు దిగుబడి వస్తుందని,అంతర పంట వేసుకొని అదనపు లాభాలను పొందవచ్చని కలెక్టర్ సూచించారు.ప్రస్తుతం మార్కెట్లో ఈ పంటకు ఉన్న డిమాండ్ ను బట్టి చూస్తే ఎకరానికి కనీసం రూ.లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం ఆర్జించే అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఒక్కసారి ఆయిల్ పామ్ సాగు చేపడితే,కనీసం ముప్పై సంవత్సరాల పాటు ఈ పంట ద్వారా గణనీయమైన ఆదాయం పొందవచ్చని సూచించారు.ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ పామ్ పంట సాగుకు ఉపయోగపడే ఆధునిక పరికరాలను సబ్సిడీపై అందించేలా చొరవ చూపుతామని అన్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిని కనబరుస్తూ,అవగాహన సదస్సులో కలెక్టర్ సమక్షంలోనే డీ.డీలు చెల్లించేందుకు ముందుకు రాగా,కలెక్టర్ వారిని అభినందించారు.అదేవిధంగా ఆయిల్ పామ్ సాగు ద్వారా ఆదర్శంగా నిలుస్తున్న బాశెట్టి గంగాధర్,రాహుల్ రాజ్,బాశెట్టి లక్ష్మణ్ తదితర రైతులను ఘనంగా సన్మానించారు.ఆయిల్ పామ్ పంట దిగుబడులతో కూడిన ఉత్పత్తులు,అధునాతన వ్యవసాయ పరికరాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను రైతులకు కలిసి సందర్శించారు.ఈ సదస్సులో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి,ప్రీ-యూనిక్ కంపెనీ ఏరియా మేనేజర్ సాయి కిరణ్,వ్యవసాయ,ఉద్యానవన శాఖల అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# చెక్కులు పంపిణీ చేసిన మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, నేటి శుభోదయ :** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సతీమణి జానకి శుక్లా ఈరోజు ఉదయం హైదరాబాద్ శివార్లలోని ముచ్చింతల్‌లో కొలువై ఉన్న 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ'నీ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె శ్రీ రామానుజాచార్యుల విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణంలోని 108 దివ్య దేశాలను,ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆమె ప్రత్యేకంగా పరిశీలించారు.ఆలయ నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికి,రామానుజాచార్యుల విశిష్టతను,ఈ క్షేత్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ ఆధ్యాత్మిక పర్యటనలో ఆమె శ్రీ రామానుజాచార్యుల బోధనల పట్ల ఆసక్తిని కనబరిచారు.

# మన సంస్కృతిలో నృత్య కళకు ప్రత్యేక స్థానం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమారి అబ్దేశి సదాలక్ష్మి.



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** మన సంస్కృతిలో నృత్య కళకు ప్రత్యేక స్థానం ఉందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమారి అబ్దేశి సదాలక్ష్మి  గుర్తు చేశారు.విద్యార్థి దశలో చదువుతో పాటు నృత్య కళలో శిక్షణ పొందడం భవిష్యత్తులో గొప్పవరంగా మారే అవకాశాలు ఉంటాయని ఆమె అన్నారు.శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో ఏర్పాటు చేసిన అరుంధతి నాట్యాలయంను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమారి అబ్దేశి సదాలక్ష్మి మాట్లాడుతూ..ఆడపిల్లలు కూచిపూడి నాట్యంలో తర్ఫీదు పొందడానికి ఉత్సాహం చూపడం  సంతోషకరంగా ఉందన్నారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కూచిపూడి నాట్యం గిన్నిస్ బుక్ ఆఫ్ వర్డ్ రికార్డ్ సృష్టించిందని గుర్తు చేశారు.నృత్య ప్రదర్శన ఓ కళాపోషణ అని అన్నారు.ఎంతో నృత్యకారులు తమదైన ప్రదర్శనలతో కన్నవారికి, ఉన్న ఊరికే కాదు రాష్ట్రానికి, దేశానికి కీర్తి సాధించారని  చెప్పారు.ఈ కార్యక్రమయంలో అరుంధతి నాట్యాలయం స్థాపకురాలు మాస్టర్ సిద్ధం అరుంధతి ఆమె తల్లిదండ్రులు సిద్ధం లత,శ్రీనివాస్ తోపాటు  ప్రశాంత్ కాలనీ పొదుపు సంఘం మాజీ అధ్యక్షులు ఆర్క.మలేష్ కుమార్,కార్యదర్శి ఎన్నే.ఖర్,సంఘం సభ్యులు రవీందర్  రెడ్డి,డి.ఆంజనేయులు,కే.గణేష్,శ్రీనివాస్,సీనియర్  జర్నలిస్టు పద్మారం వెంకటేష్,వెంకటేశ్వర్లు,ఎం.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్ర నగర్ లో ఎంఆర్ పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** ఎంఆర్ పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాని పురస్కరించుకొని రాజేంద్రనగర్ లో ఘనంగా ఎంఆర్ పిఎస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ముఖ్య అతిథిగా జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు వనం నర్సింహా మాదిగ హాజరు అయ్యి జెండాను ఆవిష్కరణ చేశారు.అలాగే మాదిగ గుండె చప్పుడు అయిన డప్పును వాయించి మాదిగ బలాని రాజేంద్రనగర్ పట్టణములో ధ్వనింప చేశారు,ప్రేమావతి పేట్,వెంకటేశ్వర కాలనీ,బుద్వేల్, ఉప్పర్ పల్లి,హైదర్ గూడ లల్లో జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది,ఈ కారిక్రమములో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు



పోతురాజు యాదయ్య మాదిగ,రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజేంద్రనగర్ సర్కిల్ ఇంచార్జ్ క్యాసారం శంకర్ రావు మాదిగ, మద్దూరి రాజు, రాజేంద్రనగర్ కన్వీనర్ గడ్డం సామెల్ మాదిగ, పలుగుచెరువు మహేష్,మంగలారం శ్రీనివాస్,జాన్ పాల్, ఎడ్లకాడి సూర్యం,భాస్కర్, గోపాల్వీర్లపల్లి నవీన్, మహేష్, లేవిరాజ్, అప్పరెడ్డి గూడెం మహేందర్,కుమార్,సికెందర్,చంద్ర శేకర్, సుమన్,నాని,అనిల్, జనార్దన్,కమల్, కార్తీక్,టిల్లు తదితరులు పాల్గొన్నారు.




## డిబీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలిగా బొర్ర సంపూర్ణ ఏకగ్రీవ ఎన్నిక



**నేటి శుభోదయ, హసన్‌పర్తి :** దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షురాలిగా హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన బొర్ర సంపూర్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో సోమవారం నిర్వహించిన డీబీఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా 11వ మహాసభల్లో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోగా, జిల్లా అధ్యక్షురాలిగా బొర్ర సంపూర్ణను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గత 15 సంవత్సరాలుగా దళిత, బహుజన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బొర్ర సంపూర్ణకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొర్ర సంపూర్ణ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నుకోవడంలో సహకరించిన డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, రమాబాయి అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దళిత, బహుజన వర్గాల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## బుద్దే రాజుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ములుగు జిల్లా నేతల ఘన నివాళులు




**నేటి శుభోదయ, ములుగు :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ములుగు జిల్లా పరిధిలో ములుగు మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా సేవలందించిన బుద్దే రాజు ఆకస్మిక మరణం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు తవిటి దిలీప్ కుమార్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ దురిశెట్టి విజయ్ కుమార్, మోహన్‌దాస్, నిహాల్ తదితరులు బుద్దే రాజు నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అంత్యక్రియల్లో పాల్గొని తమ చివరి నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తవిటి దిలీప్ కుమార్ మాట్లాడుతూ, "బుద్దే రాజు పార్టీ అభివృద్ధికి సోషల్ మీడియా విభాగంలో ఎంతో నిబద్ధతతో సేవలందించారు. ఆయన సేవలను పార్టీ ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుంది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు.

## మరికాల గ్రామపంచాయతీలో వన మహోత్సవం సందర్భంగా మొక్కల పంపిణీ





**నేటి శుభోదయ, ములుగు, వెంకటాపురం :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం మరికాల గ్రామపంచాయతీలో మంగళవారం వన మహోత్సవం సందర్భంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామపంచాయతీ సర్పంచ్ కె. కన్నయ్య, ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు విస్తృతంగా మొక్కలు నాటాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె. కన్నయ్య, సింధు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం : జాయింట్ రిజిస్ట్రార్ గట్టు గంగాధర్













**ఖమ్మం, నేటి శుభోదయ :** ఆరోగ్యమే మహాభాగ్యం అని ఖమ్మం జాయింట్ రిజిస్ట్రార్ గట్టు గంగాధర్ పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలో గల ది సిట్ జన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బ్యాంకు ఆవరణలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సహకార వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ది సిట్ జన్ బ్యాంకు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. నేటి సమాజంలో నిరంతరం పేదలకు వైద్య ఆరోగ్యం అందుబాటులో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఇలాంటి వైద్య ఆరోగ్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో చేయూత ఇచ్చినట్లు అవుతుంది అని తెలిపారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ గంగవరపు ఉషశ్రీ మాట్లాడుతూ భవిష్యత్తులో సిట్ జన్ బ్యాంకు ఆధ్వర్యంలో అనేక మందికి వైద్య ఆరోగ్య శిబిరాల ద్వారా ఎక్కువ మందికి వైద్య సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ప్రముఖ సీనియర్ వైద్యులు డివిఎస్ ఎల్ ఆనంద్ మాట్లాడుతూ మాకు సొసైటీ రీజనల్ మేనేజర్ గంగవరపు సాయిబాబు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మీరు తప్పకుండా రావాలని కోరడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉచితంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడంతో పాటు రాయితీపై మందులు అందజేయడం గొప్ప మనసున్న మనిషి సాయిబాబు అని కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా బ్యాంకు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తాము పాలు పంచుకోవడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. అనంతరం అతిధులను ఘనంగా సన్మానించారు. ఈ వైద్య శిబిరం సుమారు 150 మంది రోగులు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఇంకా వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు వేముల రాజశేఖర్, సామాల అమర్ నాథ్, సొసైటీ రీజనల్ మేనేజర్ గంగవరపు సాయిబాబు. సొసైటీ బ్రాంచ్ మేనేజర్ కొత్తా సైదేశ్వరరావు, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మున్సిపాలిటీలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**షాద్ నగర్, నేటి శుభోదయ :** ఎమ్మార్పీ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మార్పీఎస్ కొత్తూరు మండల అధ్యక్షులు జెనిగి శ్రీశైలం మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు అనంతరం మాదిగల ఆత్మగౌరవ పోరాటంలో ఎమ్మార్పీఎస్ చేసిన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల సామాజిక రాజకీయ హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించిందన్నారు రిజర్వేషన్ల వర్గీకరణ కోసం నిరంతరం పోరాడిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని కొనియాడారు ఉద్యమ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని సామాజిక న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారువేడుకల్లో నాయకులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్




మాజీ అధ్యక్షులు జనార్ధన్ మాదిగ,తుప్పర రమేష్,కర్రోళ్ల లక్ష్మయ్య, తుప్పర గణేష్,కాశి గాని యాదయ్య, తుప్పర శంకరయ్య,గాలి గాని ఆంజనేయులు,జెనిగిశివ,నాగాని ప్రమోద్ కుమార్,నాగాని సురేందర్,కర్రోళ్ల రాజకుమార్,బైండ్ల బాలకృష్ణ,జెనీగి శ్రీకాంత్,ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

### - జూలై 15 వరకు దరఖాస్తులకు ఆహ్వానం

**నేటి శుభోదయ, పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ప్రాయోజకత్వంలో, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) ఆధ్వర్యంలో జిల్లా నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. శిక్షణ పూర్తైన అనంతరం అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ సహాయం, ఉపాధి మార్గదర్శకత్వం కూడా అందించనున్నట్లు తెలిపారు.సినిమా టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్, కన్స్ట్రక్షన్ ట్రేడ్స్‌లో శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. సినిమా టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ కోర్సులు మూడు నెలల పాటు నిర్వహించబడతాయని, ఎస్ఎస్సీ లేదా అంతకంటే పై విద్యార్హత కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ కోర్సుల్లో సినిమాటోగ్రఫీ, సౌండ్ రికార్డింగ్, వీడియో ఎడిటింగ్, డిజిటల్ డిజైన్ అండ్ సోషల్ మీడియా మేనేజ్‌మెంట్, డబ్బింగ్, వాయిస్ ఓవర్ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. అదేవిధంగా కన్స్ట్రక్షన్ సేఫ్టీ, కన్స్ట్రక్షన్ ఎలక్ట్రిషియన్, సర్వేయర్, సూపర్వైజర్ (స్ట్రక్చర్), ఎం.ఈ.పీ. (మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్), స్కాఫోల్డింగ్ స్కిల్ ప్రోగ్రామ్ వంటి కోర్సులను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి కోర్సుకు నిర్దేశించిన విద్యార్హతల ప్రకారం అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో నమోదు చేసుకున్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు



కోవాలని, సీట్లు పరిమితంగా ఉన్నందున ఆలస్యం చేయకుండా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 99633 13318, 90002 94176 నంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620